ప్రజాశక్తి

ఆదివారం 4 జూన్ 2023 | 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మేము క్షేమంగా ఉన్నాం..

- ప్రమాదానికి గురైన యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్‌లో చీరాల ప్రయాణికులు
- వస్త్రాల కొనుగోలు కోసం వెళ్లిన ఆరుగురు వ్యాపారులు..
- ఆందోళన చెందిన ప్రయాణికుల కుటుంబసభ్యులు..
- వాట్సప్ ద్వారా క్షేమ సమాచారంతో ఊపిరి పీల్చుకున్న వైనం

క్షేమంగా ఉన్నట్లు వాట్సప్‌లో ఫొటో పంపిన వ్యాపారులు

ప్రజాశక్తి-చీరాల

ఒడిస్సాలో మూడు రైళ్లు ఢీకొన్న ఘటనలో 288 మంది దుర్మరణం చెందిన విషయం విదితమే. ఈ ప్రమాదం జరిగిన సమయంలో యశ్వంతపూర్ -హౌరా రైలులో చీరాలకు చెందిన ఆరుగురు ప్రయాణికులు ఉన్నారు. చీరాల పట్టణంలోని బెస్తపాలానికి చెందిన షేక్ ఆలి, షేక్ బాషా, షేక్ అహాబి, నారాయణ, షేక్ అజారుద్దీన్ ఎం రాజేష్ రెడీమేడ్ వస్త్ర దుకాణాల యజమానులు. వీళ్లు చీరాల నుంచి యశ్వంతపూర్ హౌరా రైల్వేలకు ఏసీ బోగీలో రిజర్వేషన్ చేయించుకుని బయలుదేరారు. ఈ ఘటన జరిగిన సమయంలో ఈ రైలు ముందు కొన్ని బోగీలు మాత్రమే చెల్లాచెదురుగా పడ్డాయి. వీరు మధ్య భోగీలో ఉండటంతో ప్రమాదం తప్పింది. అనంతరం వీరు బస్సులో తమ గమ్యానికి చేరుకున్నారు. రైలు ప్రమాదం నేపథ్యంలో తామంతా సురక్షితంగా ఉన్నామని కుటుంబసభ్యులకు, స్నేహితులకు వాట్సప్ ద్వారా తెలియజేశారు. తామంతా సురక్షితంగానే ఉన్నామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ మేరకు ఆర్పీ ఎఫ్ జిఆర్పి పోలీసులు కూడా వీరి వద్ద వివరాలను సేకరించి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మొత్తంగా చీరాల ▶ 2లో

'ప్రకాశం' కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూమ్

ఆర్డీవో కార్యాలయంలో హెల్ప్ లైన్ ఏర్పాటు

ఉపాధ్యాయుల

బదిలీల ప్రక్రియ తుదిదశకు..

- పదోన్నతుల జాబితా సిద్ధం..
- బదిలీల జాబితా ఖరారు
- నేడు మొత్తం ఖాళీలు ఆన్‌లైన్‌లో ఉంచనున్న విద్యాశాఖ
- 5న ఇంటి నుంచే కోరుకున్న స్థానాలు ఎంచుకునే అవకాశం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ తుది దశకు చేరింది. వారం రోజులుగా బదిలీలపై కుస్తీలు పడుతున్న విద్యాశాఖ అధికారులు బదిలీల వ్యవహారాన్ని ఓ కొలిక్కి తెచ్చారు. ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయుల సమాచారాన్ని పరిశీలించి జాబితాలు తయారు చేశారు. పదోన్నతులు పొందేవారి జాబితా ఈ పాటికే సిద్ధమైంది. ఈ జాబితాలో 500 మందికి పైగా ఉన్నారు. ఇక బదిలీలు కోరు కున్న వారి జాబితా సిద్ధమైనా ఉన్నతాధికారుల ఆమోదంతో రావాల్సి ఉంది. ఆదివారం నాటికి మొత్తం ఖాళీలను ప్రకటించాల్సి ఉంది.

ఇప్పటికే ఖాళీలు ఎక్కడున్నాయనేదీ తేల్చారు. వాటిని ఖరారు చేశారు. సోమవారం నుంచీ వీటిని ఆన్‌లైన్‌లో ఉంచుతారు. ఇంటి నుంచే ఉపాధ్యాయులు కోరుకున్న స్థానాన్ని ఎంచు కునే అవకాశం కల్పిస్తారు. వారికున్న సీనియారిటీ ప్రకారం స్థానాలు కనిపిస్తాయి. పాస్‌వర్డు కూడా కేటాయించారు. ఆన్‌లైన్‌లో లాగిన్ అవ్వాలి. అప్పుడు ఖాళీలు కనిపిస్తాయి. గతంలో మాదిరిగా జిల్లా కేంద్రానికి వచ్చి గంటల తరబడి వేచిఉండాల్సిన అవసరం లేదు. ఇంటిలో ఉండే బదిలీ వ్యవహారంలో భాగస్వాములు కావచ్చు. అయితే జాబితాల్లో జరిగిన తప్పిదాలను సరిచేసేందుకు కసరత్తు చేశారు. దాదాపుగా వాటిని సరిచేశారు. మొత్తం ఆరు వేల మంది బదిలీల కోసం ధరఖాస్తు చేసు కోగా.. ఇందులో 3 వేల మంది విధిగా బదిలీ అవుతారు. ఎందుకంటే 8 ఏళ్లు నిండిన వారిని అక్కడ నుంచి తప్పనిసరిగా బదిలీ చేయాల్సి ఉంది. మరో 3 వేల మంది ఇతర కారణాల రీత్యా బదిలీ కోసం రిక్వెస్టు పెట్టుకున్నారు. వీరికి అనుకూలమైన స్థానాలు లభిస్తేనే వెళతారు. లేకుంటే అక్కడే ఉండే అవకాశం కూడా కల్పించారు. నివాసప్రాంతాలకు దూరంగా ఉన్న వాళ్లూ, గతంలో అనివార్యంగా బదిలీ అయిన ఉపాధ్యాయులు, ఇతర సమస్యలున్న వారంతా ఇప్పుడు రిక్వెస్టు కింద దరఖాస్తు చేసుకున్నారు. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి వ్యాధులు ఇతర ఆరోగ్య సమస్యలున్న వారికి జిల్లా కేంద్రానికి దగ్గరలో వేసే వెసులుబాటు కల్పించారు. వీరంతా దరఖాస్తులో ఈ సమాచారం పొందుపరిచారు. ఇక బదిలీల ప్రక్రియ తుదిదశకు చేరింది. జిల్లాలో ఉన్న ఖాళీలన్నీ ప్రకటించాలని యుటిఎఫ్ కోరుతోంది. ప్రస్తుతం పిల్లలు లేని కారణంగా గతంలోనే చాలా పాఠశాలలను మూసేశారు. ఇప్పుడు మిగులు పేరుతో కొంద రిని బదిలీ చేస్తున్నారు. అక్కడ కేవలం పిల్లలు లేకపోవడమే కారణం.. ఇలాంటివి మండలానికి నాలుగు నుంచి ఐదు పోస్టులు వరకూ ఉన్నట్లు సమాచారం. వీటిని విద్యాశాఖ బ్లాక్ లిస్టులో పెట్టాలనే ఆలోచనలో ఉంది. బదిలీలు పూర్తయ్యాక ఇవి సుమారు 150 పోస్టులకుపైగానే మిగిలిపోతాయని సమాచారం. వీటిని భవిష్యత్‌లో భర్తీ చేసే అవకాశం కూడా లేనట్లే. ఎందుకంటే పిల్లలు లేనందున మిగులుగా తేలారు. పాఠశాలలపై దృష్టి లేనందున పిల్లలు తగ్గారు. పిల్లలను పెంచుకుంటే పోస్టులు కూడా ఉంటాయి. ఈ అంశాలపై విద్యాశాఖకు దృష్టి లేదు. ఫలితంగానే పాఠశాలలను విలీనం పేరుతో మూసేశారు. ఇప్పుడు ▶ 2లో

భానుడు భగభగ..

- ప్రతాపం చూపుతున్న సూర్యుడు
- వాతావరణ అసమతుల్యతే కారణం
- అల్లాడిపోతున్న జిల్లా ప్రజానీకం
- నానాపాట్లు పడుతున్న చిరు వ్యాపారులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

భానుడు ప్రతాపం చూపటంతో జిల్లా ప్రజానీకం అల్లాడిపోతున్నారు. రోహిణి కార్తె ఎండలకు వడగాల్పులు తోడవటంతో ఉక్కపోతతో చిన్నాపెద్ద తేడా లేకుండా అందరూ నానా ఇబ్బందులు పడుతున్నారు. వాతావరణ అసమతృలత కారణంగా ఓ పూట ఎండ, మరో పూట వర్షం పడుతోంది. ఎండల ధాటికి వాహనదారులకు తిప్పలు తప్పటం లేదు. నిత్యం రోడ్లపై వ్యాపారాలు చేసుకుంటున్న చిరువ్యాపారులు ఎండల ధాటికి అల్లాడిపోతున్నారు.

రోహిణి కార్తె ఎండలతో జిల్లాలోని ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. జిల్లా కేంద్రమైన ఒంగోలులో శనివారం 44 డిగ్రీల సెల్సియన్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జిల్లాలోని మద్దిపాడు, కనిగిరి, నాగులుప్పలపాడు, పామూరు, మార్కాపురం, యర్రగొండపాలెం తదితర ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. రోహిణి కార్తె ప్రారంభం కావటంతో ఎండల తీవ్రత పెరిగిపోయింది. ఎండలకు తోడు వడగాల్పులు వీస్తున్నాయి. మరో వైపు ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. దీనికి తోడు గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ కోతలు ప్రజలు మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఉదయం తొమ్మిది గంటల నుంచే భానుడు ప్రతాపం చూపతున్నాడు. 11 గంటలకే రహదారులన్నీ నిర్మానుష్యంగా తయారవుతున్నాయి. కొన్ని షాపుల యజమానులు 11 గంటలకే మూసివేయవటం ఎండల తీవ్రతను తెలియజేస్తోంది.

వాతావరణ అసమతుల్యతే కారణం

వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులే ఎండల తీవ్రత పెరగటం, వర్షాలు పడటానికి కారణంగా శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గ్లోబల్ వార్మింగ్ కారణంగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఒక రోజు ఎండ పెరగటం, మరుసటి రోజు భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం పడటం ఇందుకు నిదర్శంగా చెబుతున్నారు. అడవుల విస్తీర్ణం తగ్గటం, మొక్కలు నాటడానికి ప్రజలు ఆసక్తి చూపకపోవటం వాతావరణంలోని మార్పులకు మరో కారణం.

వాహనదారులకు తప్పని తిప్పలు

పెరుగుతున్న ఎండలతో వాహనదారులకు తిప్పలు తప్పటం లేదు. ద్విచక్ర, త్రిచక్ర వాహనదారులు తలపై టోపీ, ముఖానికి చేతి రుమాలు కట్టుకున్నా ఎండలు, వడగాల్పులతో నానా ఇబ్బందులు పడుతున్నారు. మహిళా వాహనదారులు ముఖానికి స్కార్ఫ్‌లు కట్టుకున్నా ఎండల నుంచి రక్షణ దొరకటం లేదు. కొందరు వాహనదారులు హెల్మెట్లు పెట్టుకున్నా ఎండల ధాటి నుంచి తప్పించుకోలేకపోతున్నారు.

చిరు వ్యాపారుల బాధలు వర్ణనాతీతం

ఎండల ధాటికి చిరు వ్యాపారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. జామకాయలు, ఆపిల్, దానిమ్మ, వివిధ రకాల పండ్లు అమ్ముకునే చిరు వ్యాపారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండలోనే ▶ 2లో

ప్రభుత్వ వైద్యులను అభినందిస్తున్న దృశ్యం

బాపట్ల ఏరియా వైద్యశాలలో

అరుదైన శస్త్రచికిత్స

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల ఏరియా వైద్యశాల చరిత్రలో అరుదైన శస్త్రచికిత్స జరిగింది. వైద్య బందం, సహాయక సిబ్బంది మూడు గంటల పాటు శ్రమించి పవన్ అనే వ్యక్తికి అరుదుగా ఏర్పడే కంజనేటల్ పెరికాక్ జియేల్ ఎక్సోప్లెటిక్ గ్రోత్ తొలగించింది. దీని వల్ల పవన్ 16 సంవత్సరాల నుండి అనుభవిస్తున్న బాధకు ఉపశమనం కలగజేశారు. గొర్ల శ్రీనివాసరావు, మేథ కాలేజ్ సమన్వయంతో శస్త్ర చికిత్సను జయప్రదం చేసిన వైద్య బందాన్ని బాపట్ల ఏరియా హాస్పిటల్ ఆవరణలో శాలువాలు, పూలదండలతో శనివారం ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీతల తరపున హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధార్థ మాట్లాడుతూ అందరి సహకారంతో శస్త్రచికిత్సను విజయవంతం చేశామన్నారు. వైద్యులు డాక్టర్

ప్రభుత్వ వైద్యులకు అభినందన

సుబ్రహ్మణ్యం, డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కృష్ణారావులతో కూడిన వైద్యబృందాన్ని అభినందించారు. భవిష్యత్తులో కూడా మెరుగైన వైద్య సేవలు అందించుటకు తాము ఎల్లవేళలా సిద్ధమని తెలియజేశారు. కార్యక్రమంలో బాపట్ల రెడ్ క్రాస్ కార్యదర్శి నారాయణ బట్టు, గొర్ల శ్రీనివాసరావు, బాపట్ల ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులు వేజెండ్ల శ్రీనివాసరావు, బుర్ర ఆంజనేయులు, జివిఎల్ మోహన్ గౌడ్, బండ్రెడ్డి గోపి, విన్నకోట శ్రీనివాసు, తన్నీరు గోపి, శ్రీకాంత్, రెడ్డి సుబ్బారావు, చల్లా శ్రీకాంత్, శ్రీ భావపురి విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఆవుల వెంకటేశ్వర్లు, మోర్ల చిన్న వెంకటేశ్వరరావు, దర్శి భాస్కరరావు, కొమ్మనబోయిన ఫణి పాల్గొన్నారు.

బదిలీల ప్రక్రియ తుదిదశకు..

(మొదటిపేజీ తరువాయి)

పిల్లలు లేరనే కారణంతో పోస్టులు రద్దయిపోయేలా చేస్తున్నారు. విలీనం తర్వాత చాలా చోట్ల పిల్లలు బడులకు దూరమవుతున్నారు. దీనివల్ల కూడా పాఠశాలల్లో పిల్లల సంఖ్య తగ్గుతోంది. ఈ అంశంపైనా విద్యాశాఖ దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. రెండు రోజుల్లో బదిలీల ప్రక్రియ దాదాపుగా ముగియనుంది.

మేము క్షేమంగా ఉన్నాం..

(మొదటిపేజీ తరువాయి)

నుంచి ప్రయాణించిన ఆరుగురు వస్త్ర వ్యాపారులు క్షేమంగా గమ్యస్థానానికి చేరుకోవటంతో అటు కుటుంబ సభ్యులతో పాటు ఇటు రైల్వే అధికారులు కూడా ఊపిరి పీల్చుకున్నారు. మరో వైపు ఇదే రైలులో చీరాలలో ఓ వివాహ కార్యక్రమానికి హాజరై తిరిగి విజయనగరానికి బయలుదేరిన సుమారు పదిమంది ప్రయాణికులు కూడా సురక్షితంగా బయటపడ్డారని తెలిసింది.

భానుడు భగభగ..

(మొదటిపేజీ తరువాయి)

నిలబడాల్సి వస్తోంది. ఓ వైపు ఎండలు, మరో వైపు వడగాల్పులతో చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎండల ధాటికి వినియోగదారులు సైతం రాకపోవటం, వ్యాపారం సరిగా జరగకపోవటంతో వారి బాధలు వర్ణనాతీతం. ఈ నెల 8 లేదా 10 తేదీ వరకు రోహిణి కార్తె కొనసాగుతుందని వాతావరణ శాస్త్రవేత్తలు చెప్పటంతో చిరు వ్యాపారులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన చైతన్య

ప్రజాశక్తి-మేదరమెట్ల

మేదరమెట్లలోని ఎస్‌బి ఫంక్షన్ హాల్‌లో శనివారం రాష్ట్ర సచివాలయ జాయింట్ సెక్రెటరీ రెవెన్యూ డిపార్ట్‌మెంట్, అమరావతిలో పనిచేస్తున్న కావలా వీరాంజనేయులు కుమారుడు మనోజ్‌కుమార్, అద్దంకి మండలంలో ఈఓఆర్‌డిగా పని చేస్తున్న దార్ల హనుమంతరావు కుమార్తె అభిజ్ఞల వివాహం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాప్ నెట్ చైర్మన్, వైసీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య, మాజీ శాసనసభ్యులు బాచిన చెంచు గరటయ్య వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొనిగల ఎలిసమ్మ, మండల కన్వీనర్ సాదినేని మస్తాన్‌రావు, జజ్జన ఆనందరావు, జ్యోతి రమేష్, జ్యోతి హనుమంతరావు, మన్నే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన జీవన విధానమే లక్ష్యం

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని చీరాల అటవీ క్షేత్రం కూకట్లపల్లి బీట్ అధికారి కె రమేష్ అన్నారు. శనివారం మండలంలోని ఇసుక దర్శిలోని మేకలకుంట వద్ద ఉపాధి కూలీలు స్థానిక ప్రజలతో ప్లాస్టిక్ నివారణపై అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించారు. సుధాకర్, ఏపీఓ లక్ష్మీ నారాయణ, మీరావలి ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

శ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఒ.ఎస్ 292/2020

చందలూరి కొండయ్యశెట్టి .... వాది

వర్సెస్

ఉల్లగంటి సుజాత .... ప్రతివాది

టు

ఉల్లగంటి సుజాత, భర్త: లేటు హరిబాబు, దర్శి. ప్రస్తుత నివాసం బాలకృష్ణాపురం, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా.

పై నెంబరు వాది దావా పరిహారము కోరి మీపై దావ దాఖలు చేసి ఉన్నాడు. కనుక మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్నచో తే 21-06-2023 ది ఉదయం గం. 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేకున్న మీకు పరోక్షముగా తీర్మానం కాబడును.

వాయిదా తేది: 21-06-2023.

స్థలం: దరిశి, ది: 03-06-2023

వడ్డమాని శ్రీనివాసశాస్త్రి, అడ్వకేట్

దరిశి, సెల్: 94401 09385

నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు, మహిళా సంఘాల నాయకులు

రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన

బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని ఐద్వా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం సంతనూతలపాడులోని అంబేద్కర్ నగర్‌లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా మండల కార్యదర్శి ఎన్ మాలతి మాట్లాడుతూ మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. బిజ్ భూషన్ను అరెస్ట్ చేయకపోతే దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆమె హెచ్చరించారు. మహిళా రెజ్లర్ల కుటుంబాలకు భద్రత కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. బిజెపి ఎంపీ బిజ్ భూషణ్ను అరెస్ట్ చేయాలని మహిళా రెజ్లర్లు చేస్తున్న పోరాటానికి ఐద్వా వ్యవసాయ కార్మిక సంఘం మద్దతు ప్రకటించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు ఎం రాజేశ్వరి టి అనిత, పి లీలమ్మ ఎం అంజమ్మ, ఎలమందమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నేరుసుల వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి అన్నవరపు శేషారావు, సిఐటియు మండల నాయకులు పి శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

25 కేసులు నమోదు

ప్రజాశక్తి-చిన్నగంజాం

మోటారు వాహన చట్టాన్ని ఉల్లంఘించిన వాహనదారులపై 25 కేసులు నమోదు చేసి 3400 జరిమానా విధించినట్లు ఎస్ఐ కె సురేష్ తెలిపారు. శనివారం మండలంలోని కడవకుదురు వద్ద నో యాక్సిడెంట్ డే కార్యక్రమంలో భాగంగా వాహనాలను తనిఖీ చేశారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి జరిమానా విధించారు.

CHANGE OF NAME

I, **H. PARVATI** wife of No: **14445476H**, Rank: **L/HAV (DMT)**, Name: **DHARAMARAO HARIPURAM** presently residing at Main Street, Chintala Poluru Village, Marripadu Post, Meliaputti Mandal, Srikakulam District, Andhra Pradesh, Pin: 532215. have changed my Name from **H. PARVATI to HARIPURAM PARVATHI** as per affidavit dated 01-06-2023 before public Notary, Srungavarapukota.

ఒరిజనల్ డి.కె. పట్టా పోయినది.

కొప్పర్తి వెంకట నాగ మల్లేశ్వరి అను నేను వ్యవసాయ కూలీ పనుల వలన జీవనం. మాది స్వగ్రామము ఉప్పుగుండూరు, ఎన్.జి పాడు మండలం ,ప్రస్తుతం నేను గుండ్లా పల్లి గ్రోత్ సెంటర్లో గత 3 సంవత్సరముల నుండి నివసించుచున్నాము నిన్నటి దినము అనగా తేది. 02-06-2023 న మా స్వగ్రామమునకు మా బంధువులను చూచుటకు ఆటోలో వచ్చి తిరుగు ప్రయాణములో ఎస్.జి.పాడు వచ్చే సరికి నా బ్యాగు పోయినట్లుగా గుర్తించితిని. దానిలో మానాన్న గారి పేరుతో ఉన్న ఒరిజినల్ డి.కె. పట్టా 1972 లో క్రిష్ణాజిల్లా ముదినేపల్లి మండలం, వైవాక గ్రామము - సర్వేనెం. 363/2 మరియు 787/2 లో య 1.95 సెంట్లు భూమికి గవర్నమెంటు వారు పట్టా మంజూరుచేసియున్నారు. మరియు ఆ బ్యాగులో మా ఇంటికి సంబంధించిన కాగితములు కూడా. ఉండియున్నవి. నేను నా బ్యాగు కొరకు చుట్టు ప్రక్కల వెతికినమా దొరకలేదు మరియు తోటి ప్రయాణికులను కూడా విచారించిననూ ప్రయోజనం ఉండలేదు. కావున నా యొక్క బ్యాగు దొరికినవారు ఈ క్రింది చిరునామాకు గాని, ఫోన్ నెం కు గాని తెలియపరచవలసిందిగా. కోరుచున్నాను.

ఇట్లు

కొప్పర్తి వెంకట నాగమల్లేశ్వరి

సెల్ : **6305210857**

ప్రకటన

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A NO: 774/2022

IN

O.S NO :210/2014

బిట్వీన్:

యలగాల రజిని .....పిటిషనర్/వాది

అండ్

సారెద్దు హనుమాయమ్మ అండ్ 6 మంది ...... రెస్పాండెంట్ / ప్రతివాదులు

TO

సారెద్దు నరేష్ (R5) తండ్రి శివయ్య, మల్లాయపాలెం గ్రామం, బల్లికురవ మండలం, ప్రకాశం ప్రస్తుతం బాపట్ల జిల్లా. అద్దంకి డిఎంసి ఆంధ్రప్రదేశ్.

పై నంబరు పిటిషన్లో మీకు (R5) ఎన్నిసార్లు పిటిషన్ నోటీసులో పంపినూ, మీరు ఉద్దేశ పూర్వకముగా తీసుకోకుండా ఇబ్బంది కలుగజేయుచున్నందువలన, పై కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు ఈ పిటిషన్ నోటీసులు జారీ అగునట్లుగా ఉత్తర్వులు దయచేసినారు. మీకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నయడల తేది 14.6.2023 దిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో హాజరై మీ అభ్యంతరములను తెలుపుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానింపబడునని తెలుపుకునేది.

వాయిదా తేది : 14-6-2023

అద్దంకి ఇట్లు

తేది :03-6-2023 పిటిషనర్ తరపు న్యాయవాది

ఎన్.హరిబాబు, బి,కాం.,ఎల్.ఎల్.బి

అడ్వకేట్,అద్దంకి

మండుతున్న ఎండలు.. అల్లాడుతున్న ప్రజలు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

గత రెండు రోజుల నుంచి మార్టూరు మండల పరిధిలో ఎండలు మంది పోతున్నాయి. రోజు రోజుకూ వేసవి తీవ్రత పెరుగు తోంది. ఎండలే కాకుండా నాలుగు రోజువుల నుంచి ఉక్కపోత తయారవ్వడంతో ప్రజలు బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. ఉదయం 7 గంటలకే భానుడు ఉగ్రరూపం దాల్చుతున్నాడు. ఉదయం 10 గంటలకే రోడ్లపైకి రాకపోకలు తగ్గుతున్నాయి. సాయంత్రం 5 గంటల వరకు ఎండ తీవ్రత కొనసాగుతోంది. అధికంగా ఎండ, ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఏసీలు, కూలర్లు ఉన్నవారు వాటితో ఉపశమనం పొందుతుండగా అవి లేని వారి పరిస్థితి దయనీయంగా ఉంది. ఎండ వేడిమికి ప్రజలు ఇంటి నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. రహదారులన్నీ నిర్మానుష్యంగా ఉంటున్నాయి. ఎండ తీవ్రతను తట్టుకోలేక జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులు ఎండ తీవ్రత సమయంలో రోడ్లకు ఇరువైపులా చెట్ల కింద వాహనాలు నిలిపివేసి సేదదీరుతున్నారు. ఫలితంగా ప్రధాన కూడళ్లు నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి. అత్యవసర పనులపై బయటకు వచ్చేవారు ఎండ నుంచి రక్షణగా గొడుగులు, క్యాప్‌లను రక్షణగా వినియోగిస్తున్నారు. జ్యూస్ సెంటర్లు, కొబ్బరి బోండాల వ్యాపారాలు జోరందుకున్నాయి. మరో నాలుగు రోజులు ఎండలు ఇలానే ఉండబోతున్నాయని, ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశాలు ఉండటం వల్ల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్రాంచ్ మేనేజర్, షాప్ నెం.1, 1వ అంతస్తు, గుప్తాస్ స్క్వేర్, 60 అడుగుల రోడ్డు, మాకు యిచ్చిన సంజాయిషీ మేరకు యావన్మంది ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా దార్లపాలెం గ్రామ నివాసి అయిన బొపనపల్లి వెంకట సత్యనారాయణ గారి కుమారుడు గిరిధర్‌బాబు తనకు బాపట్ల జిల్లా, బాపట్ల మున్సిపాలిటీ 15వ వార్డు పడమర బాపట్ల గ్రామ సర్వే 957/15లోతనకు 170 చ.గజములు స్థలము కలదని సదరు స్థలంకు హద్దులు: తూర్పు: మున్సిపాలిటీ వారి రోడ్డు, దక్షిణం: చెన్నూరి సూర్యనారాయణ ఇంటి స్థలం, పడమర: అంబటి వెంకట సుబ్బయ్య మరియు ఇతరుల స్థలం, ఉత్తరం: ఈమని వెంకటేశ్వర్లు ఇంటి స్థలం. సదరు స్థలంకు చీరాల సబ్ రిజిష్టర వారు ఆఫీసులో రిజిష్టర్ కాబడిన విక్రయ దస్తావేజు నెం. 18-9-2023లో పొందియున్నారని, సదరు దస్తావేజుకు లింకు దస్తావేజు అయిన బాపట్ల సబ్‌రిజిష్టర్ వారి ఆఫీసులో రిజిష్టర్ కాబడిన దస్తావేజు నెం. 1377/2022ను తనకు ముందు వారు పోగొట్టుకునియున్నారని సదరు దస్తావేజు ఎంత వెతికినను దొరకలేదని తనకు నకలు దస్తావేజును ఇవ్వడం జరిగిందని తెలియజేయుచున్నారు. పైన చెప్పబడిన ఆస్తిని ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్, ఒంగోలు వారి వద్ద తనఖా ఉంచి ఋణము పొందుటకు సంప్రదించియున్నారు. కావున సదరు దస్తావేజు ఎవరికైన దొరికిన యెడల లేదా సదరు దస్తావేజుపై ఎవరికైనను హక్కులు గాని అధికారములు గాని ఉన్నయెడల లేదా సదరు ఋణముపై ఎవరికైనను ఏమైనా అభ్యంతరములు ఉన్నయెడల దయచేసి ఈ క్రింది పేర్కొనబడిన సంతకందారుని వ్యక్తిగతంగా కాని లేదా న్యాయవాది ద్వారా గాని తన దస్తావేజులతో ఈ నోటీసు ప్రచురించబడిన 15 దినములలోపు ఈ క్రింది సంతకందారుని సంప్రదించగలరు. లేనియెడల ఎవరికి ఎటువంటి హక్కులు గాని, అభ్యంతరములు గాని లేవని భావించి మా క్లయింటు పై పేర్కొనబడిన ఆస్తిపై ఋణము ఇవ్వగలరు. గడువు తర్వాత వచ్చు అభ్యంతరములు మా క్లయింట్‌కు భద్రపరచజాలవని యావన్మందికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

చల్లా వెంకటప్పరెడ్డి, న్యాయవాది,
డోర్ నెం. 24-1-19, పాత ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా,
ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఫోన్: 98480 44909

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 172/2022

బిట్వీన్:

కర్రి వీరవెంకట సాయి రెడ్డి, తండ్రి: ఆదిరెడ్డి (లేటు), R/o. డో.నెం. 3-39, కొప్పవరం గ్రామం, అనపర్తి మండలం, తూ॥గో॥జిల్లా, పిన్:533346. ...వాది

మరియు

గుడిపాటి విజయ భాస్కర్, తండ్రి: నాగభూషణం, హెడ్ మాస్టర్, జిల్లా పరిషత్ స్కూల్, అలవలపాడు గ్రామం, జె.పంగులూరు మండలం, ప్రకాశం జిల్లా, పిన్: 523214. ...ప్రతివాది

పై నెంబరు దావా గ్రంధమునకు గాను ప్రతివాది హాజరు నిమిత్తం మీకు ఎన్నిసార్లు కోర్టు సమన్లు /నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్యంపూర్వకంగా సదరు కోర్టు సమన్లు /నోటీసులు త్రిప్పి వేయుచున్నారు. కావున **ది.20-06-2023న ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా మీ తరుపు అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు దావాను మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది)

టి.వి.వి.రమణమూర్తి, అడ్వకేట్,
దుప్పలపూడి. సెల్: 96527 36367

CHANGE OF NAME

I. **POTINI SRINIVASARAO** (Old Name) S/O **POTINI TIRAPATHAIAH**, Resident at D.No.13-106, Ramalayam Street, Cheruvu Bazar, Karamchedu Village & Mandal, Bapatla District, A.P -523168. Changing my name from **POTINI SRINIVASARAO** (Old Name) to **POTHINI SRINIVASA RAO** (New name) Hence forth I am being called as **POTHINI SRINIVASA RAO** for all purposes.

NAGARA PANCHAYAT, DARSI
E-Procurement Tender Notice (2nd Call)

S. No.	Tender Notice No	Name of the Work	Estimate Amount (Rs.in Lakhs)
1	77/E1/2023 To 84/E1/2023	Darsi Nagara Panchayat - Genreal Funds - Different Types of Developmental Works at Darsi Nagara Panchayat	44,15,837.00

Download Start Date & Time : 02/06/2023 04.00 PM
Download End Date & Time : 09/06/2023 4.00 PM
Receipts of Bids end Date & time : 09/06/2023 5.00 PM
PQ Stage Opening Date & Time : 09/06/2023 5.00 PM

S. No.	Tender Notice No	Name of the Work	Estimate Amount (Rs.in Lakhs)
1	85/E1/2023 To 101/E1/2023	Darsi Nagara Panchayat - Genreal Funds - Different Types of Developmental Works at Darsi Nagara Panchayat	94,44,496.00

Download Start Date & Time : 02/06/2023 10.00 PM
Download End Date & Time : 12/06/2023 10.30 AM
Receipts of Bids end Date & time : 12/06/2023 11.00 AM
PQ Stage Opening Date & Time : 12/06/2023 11.00 PM.

For further details visit **www.eprocurement.gov.in'**
Contact Phone No: 6303389234,9866182482

Commissioner(FAC),
Nagara Panchayat, Darsi

కొండపి ఎంపిడిఓగా రమణమూర్తి

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండల అభివృద్ధి అధికారిగా రమణమూర్తి శనివారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీలో జె.పంగులూరు ఎంపిడిఓగా ఉన్న రమణమూర్తిని కొండపికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

కొండపి ఏవోగా విజయ్‌కుమార్

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండల నూతన వ్యవసాయ అధికారిగా డి.విజయ్‌కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన రైతులకు అందజేసే విధంగా చూస్తానని అన్నారు.

చర్చించాకే సంతకాలు చేస్తాం..

ప్రజాశక్తి-పెద్దారవీడు

స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి బెజవాడ పెద్దగురవయ్య అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం జగిరింది. ఈ సందర్భంగా మండల సర్వసభ్య కోరం కోసం ఎంపిటిసిలను సంతకాలు చేయాలని కోరగా వైసిపికి చెందిన కొందరు ఎంపిటిసి సభ్యులు సంతకాలు చేయడానికి నిరాకరించారు. మేము సర్వసభ్య సమావేశంలో పలు అంశాలపై చర్చించిన మీదటనే సంతకాలు చేస్తామని చెప్పడంతో కొద్దిసేపు వాగ్వివాదం చోటు చేసుకుంది. మిగత సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ఎంపిడిఓ కల్పించుకొని సర్దిచెప్పడంలో సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశానికి అధికారులు కొందరు గైర్హాజరు కావడంతో ఎంపిటిసిలు, సర్పంచులు, ఎంపిడిఓ దృష్టికి తీసుకెళ్ళారు. సర్వసభ్య సమావేశంలో ప్రోటోకాల్ పాటించడం లేదని రామాయపాలెం సర్పంచి వెంకటరెడ్డి ఎంపిడిఓను ప్రశ్నించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు తమ శాఖలపై సమీక్షించి సమావేశాన్ని ఎట్టకేలకు ముగించారు. ఈ కార్యక్రమంలో

మాట్లాడుతున్న ఎంపిపి బెజవాడ పెద్ద గురవయ్య

జడ్‌పిటిసి ఏరువ చలమారెడ్డి, ఎంపిడిఓ నాసర్‌రెడ్డి, వైస్‌ఎంపిపిలు గుండారెడ్డి యేగమ్మ, పోటు కుమారి, కో ఆప్షన్ సభ్యులు బుజ్జి, ఎంఇఓ శ్రీనివాసులు, ఏఓ కె.బుజ్జిబాయి, పంచాయితీరాజ్ ఏఇ రవీంద్రారెడ్డి, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు లక్ష్మీ, అంజమ్మ, ఎంపిటిసిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

కాలుతున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దగ్ధం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు ప్రధాన రహదారిలోని పాత కెఎస్‌కె కళాశాల సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదవశాత్తు దగ్ధమయ్యింది. శనివారం మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో ఎండ వేడిమికి, వడగాల్పులకు ట్రాన్స్‌ఫార్మర్‌లో సాంకేతిక లోపం కారణంగా మంటలు చెలరేగి ఉంటాయని విద్యుత్ సిబ్బంది తెలిపారు. కాగా దీని సమీపంలో ఎలాంటి పూరిళ్లు లేకపోవటంతో పెను ప్రమాదం తప్పింది. అలాగే తీవ్రమైన వడగాల్పుల కారణంగా ఈ ప్రధాన రహదారిలో జన సంచారం కూడా లేకపోవటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. దీని కారణంగా ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది.

ఆటో బోల్తా.. ముగ్గురికి గాయాలు

ప్రజాశకి-యర్రగొండపాలెం

ఆటో బోల్తా పడి ముగ్గురికి గాయాలైన సంఘటన శనివారం జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. మండలంలోని సర్వాయిపాలెం గ్రామానికి చెందిన జెస్సీ, జాస్మిన్, నయోమి అనే కుటుంబ సభ్యులు పుల్లలచెరువు ఒక కార్యక్రమానికి వెళ్లి ఆటోలో తిరుగు ప్రయాణమయ్యారు. కాగా ఆటో, మోటారు సైకిల్ ఢీ కొనడంతో గురుకుల పాఠశాల సమీపంలో ఆటో బోల్తా పడింది. దీంతో ఎనిమిదో తరగతి చదువుతున్న జెస్సీకి తీవ్ర గాయాలయ్యాయి. జాస్మిన్ అనే బాలికకు చెయ్యి విరిగింది. వారిద్దరి తల్లి నయోమికి కూడా గాయాలయ్యాయి. వారిని యర్రగొండపాలెంలోని ఏరియా వైద్యశాలలో చేర్పించి ప్రాథమిక చికిత్సలు చేయించారు. మెరుగైన చికిత్సల కోసం గుంటూరుకు తరలించారు. కాగా వీరి తండ్రి పల్లెపోగు పిచ్చయ్య ఒక దినపత్రికలో విలేకరిగా పని చేస్తున్నారు.

120 గ్రాముల బంగారం అపహరణ

ప్రజాశక్తి-త్రిపురాంతకం

త్రిపురాంతకం పట్టణంలోని అంబికా జ్యూయలరీ మార్ట్‌లో శనివారం సాయంత్రం చోరీ జరిగింది. రూ.6.5 లక్షలు విలువ కలిగిన 120 గ్రాముల బంగారం చోరీకి గురైంది. తాను యర్రగొండపాలెం మండలం అయ్యంబొట్లపల్లి గ్రామానికి చెందిన సిఆర్‌పిఎఫ్ ఉద్యోగినని, తన కుటుంబ సభ్యులు వెనుక వస్తున్నారని, ఈలోగా నగలు చూపిస్తే సెలక్టు చేస్తానని నమ్మబలికాడు. షాపు యజమాని సముద్రాల గోవిందరావు నగలను ట్రేలో ఎర్రగుడ్డ వేసి ఆభరణాలు అందులో పెట్టాడు. చూస్తున్నట్లు నటించి ఆ దొంగ ఎర్రగుడ్డతో సహ మూటగట్టుకొని ఉడాయించాడు. జనం వెంట పడ్డా తప్పించుకొని పారిపోయాడు. షాపు యజమాని సముద్రాల గోవిందరావు ఫిర్యాదు మేరకు ఎస్ఐ వెంకట సైదులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

మహిళా ప్రాంగణంలో స్వచ్ఛ భారత్

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి ఆధ్వర్యంలో మండలంలోని ఎండ్లూరుడొంక వద్దనున్న మహిళా ప్రాంగణంలో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మెప్మా పీడి టి రవికుమార్, మహిళా ప్రాంగణం మేనేజర్ సుధ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే శుచి శుభ్రతల గురించి భావితరాలకు నేర్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్ఎస్డీసీ స్పెషలాఫీసర్ రవితేజ యాదవ్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఆర్ లోకనాథం, మహిళా ప్రాంగణం అకౌంటెంట్ శాంతకుమారి, స్కిల్ హబ్ కో-ఆర్డినేటర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

భూ యజమాని సంతకం నిబంధన తొలగించాలి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

వినతిపత్రం అందజేస్తున్న కౌలు రైతు సంఘం నాయకులు

కౌలు రైతులకు గుర్తింపు కార్డుల మంజూరులో భూయజమాని సంతకం ఉండాలనే నిబంధనను తొలిగించాలని కోరుతూ శనివారం కౌలురైతు సంఘం ఆధ్వర్యంలో సచివాలయంలో వినతిపత్రం అందజేశారు. కౌలురైతు చట్టాన్ని సవరించాలని భూయజమాని సంతకం నిబంధన తొలిగించాలని కోటిమంది రైతుల జీవితాలను కాపాడాలని జూన్ 5 నుంచి 12వ తేదీ వరకు జీపుయాత్రలు, పాదయాత్రలు, రాయబారం తదితర కార్యక్రమాలు చేపట్టిన నేపద్యంలో ప్రతి సచివాలయంలో కౌలు రైతుల సమస్యలపై వినతిపత్రాలు అందచేయాలని కౌలురైతు సంఘం పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా రైతుసంఘం నాయకులు జి బసవపున్నయ్య మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో 70 శాతం మంది కౌలురైతులే వ్యవసాయం చేస్తున్నారని, 32 లక్షల కుటుంబాలుంటే కోటిమంది ప్రజల కౌలుపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. సరళీకరణ ఆర్థిక విధానాలతో వ్యవసాయం నష్టాల్లో కూరుకుపోయిందని అన్నారు. దాంతో భూ యజమానులు వ్యవసాయాన్ని వదిలి ఇతర వృత్తుల్లోకి వెళ్లారు. దాంతో కూలి చేసుకొనే బలహీనవర్గాలు, దళితులు, పేదలు కౌలు వ్యవసాయంలోకి మారారు. అటువంటి వారికి గుర్తింపుకార్డులు లేకపోవడంతో పాటు రుణాలు పొందలేక విపత్తుల సమయంలో నష్టపోతున్నారు. గతంలో రుణార్హత కార్డులు, సాగు ధ్రువీకరణ పత్రాలు కొంతమేర కౌలు రైతులకు ఉపయోగపడ్డాయన్నారు. కానీ ఈ ప్రభుత్వం గతంలో ఉన్న కౌలు చట్టాలను రద్దుచేసిందన్నారు. పైగా భూయజమాని సంతకం ఉండాలని నిబంధన పెట్టడంతో కౌలురైతులు గుర్తింపు కార్డులు పొందలేకపోతున్నారు. భూ యజమాని సంతకంతో పనిలేదని గత ప్రభుత్వంలో వామపక్షాల ఒత్తిడితో చట్టం తీసుకువచ్చినట్లు తెలిపారు. ఆ నిబంధను కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ తుంగలో తొక్కి కౌలు రైతులను నష్టాల్లోకి నెట్టారు. భూ యజమాని నిబంధన తొలగించాలని, జీపుయాత్ర పాదయాత్రల అనంతరం జూన్ 12వ తేదీన రాయబారం పేరుతో విజయవాడ నుంచి ప్రకాశం బ్యారేజీ మీదుగా సిసిఎల్ కార్యాలయం మంగళగిరి వరకు జరిగే కార్యక్రమంలో వేలాదిగా రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పిచ్చికుక్కల దాడిలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి నగర పంచాయతీ పరిధిలోని తాలూకా ఆఫీస్‌సమీపంలోని రామూర్తి వీధిలో పిచ్చి కుక్కలు రెచ్చి పొయ్యాయి. దారినపోయే వారి వెంటపడి మరి కరుస్తున్నాయి. వేసవి సెలవులు కావడంతో పిల్లలు వీధుల్లో ఆటలాడుకుంటుండగా కుక్కలు 5 సంవత్సరాల బాలుడిని తీవ్రంగా గాయపర్చాయి. అదే వీధిలో మరొక మహిళ వెంటపడి కుక్కలు కరిచాయి. ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం చేయించుకుంటున్నారు. దీంతో ఆ వీధి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి పిచ్చి కుక్కలను నియంత్రించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి-పొదిలి

శుక్రవారం రాత్రి పొదిలి-మార్కాపురం రహదారిలో మాదిరెడ్డి పాలెం గ్రామం వద్ద జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఎనిమిది మంది గాయపడిన సంఘటన జరిగింది. పొగాకు బేళ్లతో వస్తున్న ట్రాక్టర్‌ను తప్పించబోయిన బోలెరో వవాహనం అదుపు తప్పి పోలీల్లోకి దూసుకుపోయింది. ఈ సంఘటనలో చెన్నైలో వ్యాపార రీత్యా స్థిరపడిన రాజస్థాన్‌కు చెందిన కుటుంబానికి చెందిన వ్యక్తి తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. అందులో ప్రయాణిస్తున్న కుటుంబ సభ్యులు ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. వీరు శ్రీశైలం దర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో చెన్నై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కాగా శనివారం సాయంత్రం పొదిలి పట్టణంలో జూనియర్ కాలేజి రోడ్డులో ఒక మైనర్ బాలుడు అతివేగంగా వాహనం నడుపుతూ ఒక మోటారు సైకిలిస్టును ఢీ కొట్టి అదుపు తప్పి ఎదురుగా వస్తున్న ఆటోను ఢీ కొట్టాడు. ఈ సంఘటనలో స్వల్ప గాయాలతో మోటారు సైకిలిస్టు బయటపడగా ఆటో ముందుభాగం దెబ్బతింది. ఆటోలో ముందు ప్రయాణీకులు ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

నివాళి అర్పిస్తున్న నాయకులు

సీపీఐ నాయకుడు రామారావు మృతి

ప్రజాశక్తి-సంతనూతలపాడురూరల్: మండలంలోని పేర్నమిట్ట శాంతినగర్‌కు చెందిన సీపీఐ నాయకులు దాసరి రామారావు శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణలు రామారావు భౌతిక కాయానికి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ దాసరి రామారావు సిపిఐ కౌన్సిల్ సభ్యులుగా, ప్రజానాట్యమండలి కళాకారుడుగా, శాంతినగర్ కార్యదర్శిగా నిరంతరం పేదల కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి కామ్రేడ్ రామారావు అని కొనియాడారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకటరావు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆర్ రామకృష్ణ, సిపిఐ సంతనూతలపాడు నియోజకవర్గ కార్యదర్శి నల్లూరి మురళి, మండల కార్యదర్శి ముత్తన అంజయ్య, సిపిఐ నాయకులు రాముడు, వాసు, మోహన్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

ఐఆర్‌ఎంఏలో ప్రవేశం సాధించిన బాపట్ల ఫుడ్ సైన్స్ విద్యార్థి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ మేనేజమెంట్ ఆనంద్ గుజరాత్‌లో బాపట్ల ఫుడ్ సైన్స్ విద్యార్థిని కావ్య శ్రీ లక్ష్మిరెడ్డి ఎంపికైందని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వై రాధ తెలిపారు. క్యాట్ పోటీ పరీక్షల్లో కావ్యశ్రీ 88 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిందన్నారు. కావ్యశ్రీని కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

డిపో మేనేజర్ శ్రీనివాస్, బదిలీ అయిన అజిత్ కుమారి

బాపట్ల ఆర్టీసీ డిపో మేనేజర్‌గా శ్రీనివాస్

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బాపట్ల ఆర్టీసీ డిపో మేనేజర్‌గా టీ శ్రీనివాస్ శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన పొన్నూరు డిపో మేనేజర్‌గా పని చేస్తూ బాపట్లకు బదిలీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న అజితకుమారి పొన్నూరు డిపో మేనేజర్‌గా బదిలీపై వెళ్తున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బాపట్ల ఆర్టీసీ డిపో అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. సిబ్బందికి అన్ని రకాలుగా సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

పంగులూరు ఎంపీడీవోగా రామాంజనేయులు

ప్రజాశక్తి-పంగులూరు

పంగులూరు మండల అభివృద్ధి అధికారిగా బి రామాంజనేయులును నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లా పరిషత్‌లో ఏవోగా విధులు నిర్వహిస్తున్న రామాంజనేయులు, పంగులూరు ఎంపీడీవోగా నియమించారు. ఇప్పటివరకు పంగులూరు ఎంపీడీవోగా పని చేస్తున్న ఎంవి రమణమూర్తిని ప్రకాశం జిల్లా కొండేపి ఎంపీడీవోగా బదిలీ చేశారు. ఆయన శనివారం ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లిపోయారు. పంగులూరు ఎంపీడీవోగా వస్తున్న రామాంజనేయులు, గతంలో ఇక్కడ ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా పనిచేస్తూ, బదిలీపై ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం వెళ్లారు. అక్కడి నుంచి జిల్లా పరిషత్‌కు బదిలీ అయ్యి, మళ్లీ పంగులూరు మండలానికి బదిలీపై వస్తున్నారు. రామాంజనేయులు సోమవారం ఇక్కడ చార్జి తీసుకునే అవకాశం ఉందని మండల పరిషత్ సిబ్బంది తెలియజేశారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న తహశీల్దార్లు, వీఆర్వోలు

ఏపీజేఏసీ గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-అద్దంకి

ఏపిజెఏసి అమరావతి 4వ ప్రాంతీయ సదస్సు ఈ నెల 8వ తేదీన గుంటూరులో జరుగుతుందని తహశీల్దారు జిబి సుబ్బారెడ్డి శనివారం తెలియజేశారు. ఈ ప్రాంతీయ సదస్సుకు ఉద్యోగులను సమాయత్తం చేసేందుకు అద్దంకి తహశీల్దారు వారి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోడ పత్రికను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా చైర్మన్ సిహెచ్ సురేష్‌బాబు, ఉపాధ్యక్షులు ఎం సత్యనారాయణ, ఇంకొల్లు తహశీల్దారు బ్రహ్మయ్య, కొరిసపాడు డిప్యూటీ తహశీల్దారు, విఆర్ఓలు, విఎస్ పాల్గొన్నారు.

రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

భూసారాన్ని పెంచుకోవడానికి పచ్చిరొట్ట ఎరువులను రైతులు తప్పనిసరిగా వినియోగించాలని మండల వ్యవసాయ అధికారి వీరగంధం కిరణ్ కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని జొన్నతాళి గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో రైతులకు వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ పచ్చి రొట్ట ఎరువులపై ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ అందిస్తుందని, కావలసిన రైతులు తమ గ్రామ రైతు భరోసా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని కోరారు. పిఎం కిసాన్ పథకంలోని లబ్ధిదారులందరూ తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు. అలా చేయించుకొని వారికి 14వ విడత నగదు ప్రభుత్వం నుంచి అందదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, గ్రామ వ్యవసాయ సిబ్బంది తన్నీరు మైనా, సలహా మండల సభ్యులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ఫొటో విధానాన్ని రద్దు చేయాలి

'ఉపాధి' కూలీలకు 200 రోజులు పని కల్పించాలి ● పని ప్రదేశాల్లో సమస్యలు తెలుసుకున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో పనిచేసే కూలీలకు 200 రోజులు పని చూపించాలని, ఆన్‌లైన్ ఫొటో విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 5వ తేదీన కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో ఉపాధి కూలీ ఎక్కువ మంది పాల్గొనాలని వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి టి కృష్ణమోహన్ పిలుపునిచ్చారు. శనివారం బాపట్ల మండలం భర్తిపూడి, గుడిపూడి గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీలు పనిచేసే పని ప్రదేశాలకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటో తీసే విధానాన్ని ఎత్తివేయాలని, పనిచేసిన బిల్లులు వెంటనే వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఆధార్ లింక్ కాకపోవటం వలన రద్దయిన జాబ్ కార్డులు పునరుద్ధరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రెండు పూటలా పని, రెండు ఫొటోలు పేరుతో వ్యవసాయ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు, కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీకి తక్కువ నిధులు కేటాయించి కూలీల ఉసురు తీసిందని, ఎండాకాలంలో 47 డిగ్రీల ఎండలో ఉదయం 10 గంటల దాకా పనిచేయమంటున్నారని, వడదెబ్బకు కూలీలు ప్రాణాలు పోతుంటే టెంట్లు, మంచినీరు, మెడికల్ కిట్లు లాంటివి ఏవీ ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు పూటలా పని, రెండు ఫొటోల విధానాన్ని తీసివేయాలని, 200 రోజుల పని తప్పకుండా ఇవ్వాలన్నారు. రూ.600 కూలి ఇవ్వాలని కోరారు. మంచినీరు లేదా మజ్జిగ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భర్తిపూడి సర్పంచ్ డాక్టర్ బి హనుమాన్ జయ, ఉపాధి కూలీ మేస్త్రీలు పద్మావతి, ప్రశాంత్ కుమార్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వేమూరు: సమస్యల పరిష్కారం కోసం సోమవారం బాపట్ల కలెక్టరేట్ వద్ద జరగనున్న ధర్నాలో ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి అగస్టీన్ పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా చుండూరు మండలంలోని చినగాదెలవర్రు,

బాపట్ల మండలంలో కూలీలతో మాట్లాడుతున్న కృష్ణమోహన్

చుండూరు మండలం చిన గాదెలవర్రులో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న అగస్టీన్

చినపరిమి గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉపాధి పని ప్రదేశాల్లో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా అగస్టీన్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఉపాధి హామీ కూలీల ఉసురు తీస్తోందని అన్నారు. వ్యవసాయంలో వచ్చిన మార్పులవల్ల, యంత్రాలవల్ల పనిదినాలు బాగా తగ్గాయని, ఈ పరిస్థితిలో ఉపాధి హామీ చట్టం మరింత పటిష్టంగా అమలు చేయాల్సిఉండగా ప్రతి సంవత్సరం నిధులు కోత పెడుతోందని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో గత సంవత్సరం కంటే 33 శాతం నిధులు కోత పెట్టిందని, గాయాలయితే కనీసం ప్రథమ చికిత్సకు మెడికల్ కిట్స్ కూడా ఇవ్వడం లేదని అన్నారు. సెల్ ఫోన్ ద్వారా హాజరు విధానం వల్ల పని పూర్తి అయినా హాజరు కోసం గంటల తరబడి కాపులు కాయల్సిన పరిస్థితి కల్పించారని దుయ్యబట్టారు. ఉపాధి హామీ చట్టాన్ని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. ఆన్‌లైన్ ఫొటో విధానం ఎత్తివేయాలని, ప్రతి మనిషికి వందరోజుల పని కల్పించాలని, రద్దు చేసిన సమ్మర్ అలవెన్స్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కంతేటి శ్రీమన్నారాయణ, పలువురు ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు దినసరి వేతనం రూ.600 లకు పెంచాలని సిఐటియు మండల కార్యదర్శి జి సుధాకర్ డిమాండ్ చేశారు. మండలంలోని పెదపులివర్రు గ్రామంలో శనివారం ఉపాధి హామీ పనులు చేస్తున్న కార్మికులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ పథకంలో కూలీలను తగ్గించేందుకు రెండు పూటల పని విధానం ప్రవేశపెట్టిందన్నారు. వేతనం సకాలంలో జమ చేయాలని, పేస్లిప్‌లు అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎం సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం రాను రాను ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తోందని ఆరోపించారు. ప్రతి మనిషికి వంద రోజులు పని దినాలు కల్పించాలని, వేసవి అలవెన్సు ఇవ్వాలని, పథకం పరికరాలైన పలుగు, పార రిపేరుకు సొమ్మును కేటాయించాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి ఈ నెల 5వ తేదీన బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మేదరమెట్ల: ఈ నెల 5వ తేదీన కలెక్టరేట్ ముందు ఉపాధి హామీ కూలీల ధర్నాకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు మోండ్రు ఆంజనేయులు అన్నారు. శనివారం మండలంలోని కొరిశపాడు గ్రామంలో ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఉపాధి హామీ కూలీలకు సమ్మర్ అలవెన్సులు ఇవ్వాలని, మెట్లకు అలవెన్సులు ఇవ్వాలని, రెండు పూటలా యాప్‌లో ఫేస్ రూటింగ్ ఫేస్ రీడింగ్‌ను ఆపాలని, లక్ష కోట్లతో ఉన్న బడ్జెటు రూ.60 కోట్లకు తగ్గించటం, మరియు జాబ్ కార్డులు అందరికీ ఇవ్వడం, పని దినాలు పెంచడం, వేతనం పెంచడం వంటి వాటిని చేయకుండా కేంద్ర ప్రభుత్వం మెల్లగా ఉపాధి హామీ పనులను నిర్ణయం చేసే ఆలోచన చేస్తుందని, ఆ ఆలోచనను మానుకోవాలని ఆయన అన్నారు.

భట్టిప్రోలు మండలంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

మేదరమెట్ల మండలంలో ఉపాధి హామీ కూలీల సమస్యలు తెలుసుకుంటున్న వ్యకాస నాయకులు

సభలో మాట్లాడుతున్న డిఎస్ నాగేశ్వరరావు

కామ్రేడ్ రాంబాబు సేవలు నిరుపమానం

ప్రజాశక్తి-బాపట్ల రూరల్: కామ్రేడ్ కొల్లి రామమోహన్‌రెడ్డి అలియాస్ రాంబాబు సేవలు నిరుపమానం అని పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగ సంఘం నాయకులు నాగేశ్వరరావు అన్నారు. పివి పాలెం మండలం భవనంవారిపాలెం గ్రామంలో జరిగిన పోస్టల్ బిపిఎం కొల్లి రామమోహనరెడ్డి సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. పోస్టల్ శాఖలో బీపిఎంగా ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. అందరికీ పొదుపు అందరికీ బీమా అనే నినాదాన్ని ప్రజల్లో తీసుకెళ్లిన ఘనత ఆయనదే అన్నారు. యూనియన్ పట్ల ఆసక్తి కనబరిచే వారన్నారు. తోటి ఉద్యోగులతో, గ్రామ ప్రజల పట్ల రాంబాబు మమకారం మరువలేనిది అన్నారు. యూనియన్ పిలుపుమేరకు ప్రతి ఆందోళన కార్యక్రమాలను సమ్మేళనం జయప్రదం చేసిన సృజనాత్మక మేధావి కామ్రేడ్ రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా రాంబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఅండ్‌టీ తెనాలి డివిజన్ సొసైటీ డివిజనల్ సెక్రటరీ సత్యనారాయణ, పోస్ట్‌మాన్ ఎన్ఎఫ్‌పిఈ డివిజనల్ కార్యదర్శి టి పోతురాజు, పోస్టల్ అసిస్టెంట్ ఎం శివయ్య, ఈ నాగేశ్వరరావు, చందోల్ పోస్టాఫీస్ ఎస్‌పి ఎం మునీర్‌అహ్మద్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్త

ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-రేపల్లె

ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ విజయ సారథి అన్నారు. పట్టణంలోని రైలు పేటలో గల రాజరాజేశ్వరి దేవస్థానంలో బాలినేని వెంకటకృష్ణ ప్రసాదరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ప్రగతి నారి శక్తి పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్త ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ విజయ సారథి మాట్లాడుతూ తీర ప్రాంత ప్రజల సౌకర్యార్థం ఈ క్యాంపును ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రగతి నారీ శక్తి రాష్ట్ర ప్రెసిడెంట్ దేవబోయిన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఉచిత మెగా వైద్య శిబిరంలో బిపి, షుగర్, ఆయాసం, చెవి, ముక్కు, గొంతు సమస్యలకు, క్యాన్సర్ సమస్యలకు, ఎముకలకు సంబంధించిన సమస్యలకు ఉచితగా వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం 108 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు. క్యాంపులో ప్రముఖ వైద్యులు అఖిల్, శివరామకృష్ణ, అరుణాచలం, మిత్ర, రోహిత, వైద్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 5
ఆదివారం 4 జూన్ 2023

రైలు ప్రమాద బాధితులను ఆదుకోవాలి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ సైదా

ప్రజాశక్తి-పొదిలి

ఒడిశా రైలు ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలను, గాయపడిన వారిని ప్రభుత్వాలు ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్ సైదా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో మతి చెందిన వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేసింది. రైలు ప్రమాదంలో మతిచెందిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 లక్షల రూపాయల నష్టపరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ రైలు ప్రమాద దుర్ఘటనలో మత్యువాత పడిన, క్షతగాత్రులైన ఆంధ్రప్రదేశ్ చెందిన ప్రయాణికులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరించి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

పిల్లలందరూ బడిలో ఉండాలి

ప్రజాశక్తి-కనిగిరి

బడిఈడు పిల్లలు అందరూ బడిలో ఉండాలని కనిగిరి సహాయకార్మిక శాఖ అధికారి సుబ్బరాయుడు తెలియజేశారు. మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా కనిగిరి పట్టణంలోని వివిద షాపులు,హెూటల్స్,రెస్టారెంట్స్‌లను తనిఖీ చేశారు. 18 సంవత్సరాల లోపు బాలలను పనిలో పెట్టుకొంటే చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని పేర్కొన్నారు. బాలకార్మిక నిర్మూలన చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌బిసిసి జిల్లా కోఆర్డినేటర్ కిరణ్‌కుమార్, గుడ్‌హెల్ప్ డైరక్టర్ మంద్రరమేష్‌బాబు, హెల్త్ సూపర్‌వైజర్ ఉమామహేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుమతి, కార్మికశాఖ సిబ్బంది రామలింగారెడ్డి, పోలీస్ శాఖ సిబ్బంది రాజశేఖర్ పాల్గొన్నారు.

కరుణానిధికి ఘన నివాళి

ప్రజాశక్తి-కనిగిరి

తమిళనాడు మాజీ సిఎం కలయింజర్ ముత్తువేల్ కరుణానిధి శతజయంతి వేడుకలను కనిగిరి పట్టణంలో నాయిబ్రాహ్మణసేవాసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కరుణానిధి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. పేదప్రజల అభ్యున్నతికి పాటుపడిన మహానేత కరుణానిధి అని కొనియాడారు. కార్యక్రమంలో నాయిబ్రాహ్మణసేవాసంఘం మరియు బిసి కులాల ఐక్యవేదిక,ప్రజాసంఘాల నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

వధూవరులను ఎమ్మెల్యే స్వామి ఆశీర్వాదం

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలంలోని అనకర్లపూడి గ్రామానికి చెందిన ముప్పారాజు లక్ష్మీనారాయణ కుమారుడు తిరుమల వివాహ కార్యక్రమానికి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్య హాజరై.. వధూవరులని ఆశీర్వదించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

బీమా యోజనపై అవగాహన

ప్రజాశక్తి-తర్లుపాడు

భారతీయ స్టేట్ బ్యాంక్ తర్లపాడు వారి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన గురించి మహిళా సంఘాలకు ఖాతాదారులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న భారతీయ స్టేట్ బ్యాంక్ కందుకూర్ రీజినల్ మేనేజర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఖాతాదారుడు ముఖ్యంగా పేదలకు భీమా అనేది చాలా అవసరమని, అందరూ తప్పనిసరిగా ఈ బీమాలో చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కందుకూర్ ఆర్‌బిఓ నుండి ఫైనాన్స్ మేనేజర్ ఎస్.సురేష్‌కుమార్, భారతీయ స్టేట్ బ్యాంక్ మార్కాపురం చీఫ్ మేనేజర్ ఎం.శ్రీనివాస్, ఏపీఎం దుర్గం పిచ్చయ్య, శ్వాయిలు, విఓఏలు, మహిళా సంఘ సభ్యులు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

58 బేళ్లు తిరుగుముఖం

ప్రజాశక్తి-కొండపి

కొండపి వేలం కేంద్రానికి శనివారం నాడు అమ్మకానికి వచ్చిన పొగాకు బేళ్ళు 836 బేళ్లు ఉన్నాయని వేలం నిర్వహణాదికారి ఎస్.రామారావు తెలిపారు. వేలం కేంద్రానికి ఎన్.ఎన్.కండ్రిక, వర్ధినేనిపాలెం, పెట్లూరు, జగ్గరాజుపాలెం గ్రామాలకు చెందిన పొగాకు రైతులు 836 బేళ్లను అమ్మకానికి ఉంచారు. అందులో వివిద కంపెనీల ఆద్వర్యంలో 778 బేళ్లు కొనుగోలు చేయగా మిగిలిన 58 బేళ్లు వివిద కారణాల చేత ఇంటికి తిరుగుముఖం పట్టాయి. వాటిలో గరిష్ఠ ధర రూ.201, కనిష్ఠ ధర రూ.150, సరాసరి ధర రూ.198.64 పలికిందన్నారు.

భూములు కోల్పోయే..

ప్రతి రైతుకూ నష్టపరిహారం ఇస్తాం..

సబ్ కలెక్టర్ సేతు మాధవన్

మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ సేతు మాధవన్

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సేతుమాధవన్ పెద్దారవీడు మండలం హనుమాన్ జంక్షన్ కుంట నుంచి పెద్దదోర్నాల మండలం గణపతి చెక్‌పోస్టు వరకు 765 నేషనల్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోయే రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా సబ్ కలెక్టర్ సేతు మాధవన్ మాట్లాడుతూ భూములు కోల్పోయే ప్రతి రైతుకు నష్టపరిహారం అందజేస్తామన్నారు. ప్రభుత్వం ధరపై అదనంగా రెండున్నర రెట్లు నష్టపరిహారం అందజేస్తామని తెలిపారు. పలువురి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట తహశీల్దార్ వేణుగోపాల్, డిప్యూటీ తహశీల్దార్ అరుణాదేవి, రిటైర్డ్ తహశీల్దార్ నాగమల్లిఖార్జునతో పాటు రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

హెల్త్ అలవెన్స్ అమలుచేయాలి

సమస్యలపై కమిషనర్‌కు వినతి

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి నగర పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ అలవెన్స్ అమలుచేయాలని, ఆప్కాస్‌లో చేర్చాలని, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం.రమేష్ డిమాండ్ చేశారు. శనివారం ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పొదిలి కమిటి కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సంధర్భంగా రమేష్ మాట్లాడుతూ పొదిలి నగర పంచాయితీగా మారి 29 నెలలు గడిచినా నేటికి నగర పంచాయితీలో కార్మికులకు కల్పిస్తున్న సబెన్ఫిట్స్ అందలేదన్నారు. ప్రాణాలను ఫణంగా పెట్టి ఎండైనా, వానైనా దుర్వాసన, దుర్గంధంతో కూడిన మురికి చెత్తను ఎత్తుతూ అనారోగ్యం పాలవుతున్న పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ అలవెన్స్ అమలు చేయకపోవడంతో ప్రతి కార్మికుడు 1,74,000 రూపాయలు నష్టపోయారన్నారు. ఆప్కాసులో చేర్చకపోవడంతో ఒక్కొక్క కార్మికుడు 26వేల రూపాయలు నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా పొదిలి నగర పంచాయితీలో కాంట్రాక్టు కార్మికులు కోటి యాభై లక్షలు నష్టపోయారన్నారు. గత సంవత్సర కాలంగా అర్జీలు ఇచ్చినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. ట్రాక్టర్ డ్రైవర్లకు 18500 రూపాయలు అన్నిచోట్ల అమలు జరుగుతుంటే పొదిలిలో ఇవ్వలేదు. జీ.వో.నెం.25 ప్రకారం డ్యూటిలో ఉండి చనిపోయిన ఇద్దరు కార్మికులకు ఇవ్వాల్సిన ఎక్స్ గ్రేషియా ఐదు నెలలైనా ప్రపోజల్స్ ఇంతవరకు కార్యాలయం నుండి వెళ్ళలేదంటే కార్మికులకు అందించాల్సిన సౌకర్యాల పట్ల అధికారుల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతుందని అన్నారు. పారిశుధ్యకార్మికులకు గత 3 సంవత్సరాలుగా యూనిఫాం, కాస్మోటిక్స్ అందించలేదన్నారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకుంటే జూన్ 17 నుండి విధులు బహిష్కరిస్తామని కమిషనర్‌కి వినతి పత్రంలో తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పొదిలి నగర పంచాయితీ కమిటి అధ్యక్ష కార్యదర్శులు డి.సుబ్బయ్య, జి.నాగులు, కె.వి. నరసింహం, బి.కోటేశ్వరావు, పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆహార కల్తీకి పాల్పడితే కఠినచర్యలు

శానిటరీ ఇన్స్‌పెక్టర్ షేక్ నయాబ్‌రసూల్

స్వీట్ షాపులో తనిఖీ చేస్తున్న షేక్ నయాబ్‌రసూల్

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ఆహార కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని మార్కాపురం మునిసిపాల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ షేక్ నయాబ్ రసూల్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని పలు బేకరీలు, స్వీట్లు షాపులను తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార కల్తీ లేకుండా చూసుకోవాలని, మోతాదుకు మించి రసాయనాలు వాడవద్దని హెచ్చరించారు. అపరిశుభ్రత వాతావరణంలో కేకులు తయారు చేయడం లాంటివి చేయవద్దని సూచించారు. తినుబండారాలలో రంగులు వాడవద్దన్నారు. కలుషితమైన ఆహారం తిన్నట్లు అయితే క్యాన్సర్ కారక రసాయనాలు మనుషుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ శానిటరీ సెక్రటరీలు, మునిసిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవధాన్యాల కిట్ బ్యాగులు పంపిణీ

కిట్ బ్యాగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-పొదిలి

పొగాకు రైతులు తమ పోలాల్లో పచ్చి రొట్ట పంటలుగా నవధాన్యాలను వినియోగించాలని పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ ఎం లక్ష్మణ్ రావు అన్నారు. శనివారం అధికార పర్యటనలో భాగంగా స్థానిక వేలం కేంద్రంలో రైతులతో మాట్లాడారు. 30 రకాల ధాన్యాలలతో కూడిన 13 కేజీల కిట్ బ్యాగులను ఆయన పంపిణీ చేశారు. నవ ధాన్యాలను పంచిరోట్ట పంటలుగా వాడటం వల్ల జీవ వైవిధ్యం పెరుగుతుందని, 365 రోజులు బహుళ పంటలతో సాగు సాధ్యమవుతుందన్నారు. వివిధ పంటల వేర్లు భూమిలో వివిధ సూక్ష్మజీవులకుఆశ్రయం ఇచ్చుటకు తద్వారా ప్రధాన పంటకు కావలసిన స్థూల మరియు సూక్ష్మ పోషకాలు లభిస్తాయన్నారు.నవధాన్యాల వలన నేలలో సేంద్రీయ కర్బన శాతం పెరుగుతుందన్నారు. అంతేకాక బహుళ పంటలవలన కలుపు ఉండదన్నారు. వాటి సాగువలన కలుగు బహుళ ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో వేలం నిర్వహణాధికారి జి గిరిరాజ్‌కుమార్, ఫీల్డ్ అఫీసర్ జి రవిబాబు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న బూచేపల్లి

వధూవరులకు 'బూచేపల్లి' ఆశీర్వాదం

ప్రజాశక్తి-దరిశి

తాళ్లూరు మండలం, లక్కవరం గ్రామ మాజీ సర్పంచ్ సోము ఇందిరమ్మ, శివశంకర్‌రెడ్డి కుమారుడు రాకేష్‌రెడ్డి-అశ్వినిల వివాహం శనివారం గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా దరిశి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, అనంతపురం ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డితో పాటు బెజవాడ సురేష్‌రెడ్డి వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు పోశం మధుసూధన్‌రెడ్డి, కోటా రామిరెడ్డి, గోళ్లపాటి మోషే, మాజీ ఎఎంసి చైర్మన్ ఇడమకంటి వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, ఓబుల్‌రెడ్డి, వెంకట్రావు, లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

సాంకేతిక పద్ధతులతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-దరిశి

నూతన వ్యవసాయ సాంకేతిక పద్ధతులను రైతులు అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టరు ఎన్ ఉష అన్నారు. శనివారం వాటర్‌షెడ్ పథకం అమలులో ఉన్న తలమళ్ళ గ్రామానికి చెందిన రైతులకు కృషి విజ్ఞానకేంద్రంలో శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు నూతన ఆధునిక పద్ధతులు గురించి రైతులకు వివరించారు. నేల ఆరోగ్యం, సంరక్షణ, వినియోగం, ఆవశ్యకతను గురించి వివరించారు. గొర్రెలు పెంపకం పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు జాహ్నవి, శివ, ఐవిరెడ్డి, కాశీవిశ్వనాథ్, రైతులు పాల్గొన్నారు.

దర్శి తహశీల్దార్ శ్రావణ్‌కుమార్ బదిలీ

ప్రజాశక్తి-దరిశి

దర్శి తహశీల్దార్ ఎం.శ్రావణ్‌కుమార్ కంభం తహశీల్దార్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో దొనకొండ తహశీల్దార్ కె.వెంకటేశ్వరరావు దరిశికి బదిలీపై వస్తున్నారు. దొనకొండ ఎఫ్.ఎ.సి.గా ఇస్తూ ప్రభుత్వం నుండి ఉత్తర్వులు అందాయి.

8,610 మందికి 'రైతు భరోసా'

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండలంలో 8610 మంది రైతులకు రూ.4 కోట్లా 74 లక్షలు వైయస్ఆర్ రైతు భరోసా పథకం కింద రైతుల అకౌంట్లలో జమ అయినట్లు మండల వ్యవసాయాధికారి వై.విజయభాస్కర్ రెడ్డి తెలిపారు.2023-24 సంవత్సరానికి గాను మొదటి విడతగా ఒక్కొక్క రైతు ఖాతాలో రూ.5500 జమయినట్లు పేర్కొన్నారు.

రైలు ప్రమాద బాధితుల కోసం

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ప్రజాశక్తి-మార్కాపురం

ఒడిశా రైలు ప్రమాదంలో చిక్కుకున్న బాధితులకు సహాయపడేందుకు మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు సబ్ కలెక్టర్ సేతు మాధవన్ శనివారం తెలిపారు. మార్కాపురం డివిజన్‌లో ఎవరైనా రైలు ప్రమాద బాధితులు, వారి కుటుంబీకులకు సహాయం అందించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివరాలు చెప్పదల్చుకున్న వారు 8886616066 సెల్ నెంబర్ ద్వారా సంప్రదించాలన్నారు.

పొదిలి: ఒడిస్సాలోని బాలేశ్వర సమీపంలో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో గాయపడిన లేదా చనిపోయిన వారి సమాచారం కోసం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో హెల్ప్‌లైన్ నెంబర్ ఏర్పాటు చేసినట్లు ఇన్‌ఛార్జీ ఆర్ఐ కె సుబ్బారావు తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో సమాచారం కోసం హెల్ప్ లైన్ నెంబర్ :8886616072కు కాల్ చేయాలన్నారు.

పాలాభిషేకం చేస్తున్న నాయకులు

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-జరుగుమల్లి

జరుగుమల్లి మండల తెలుగు దేశం పార్టీ కార్యాలయం వద్ద మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి బిసి నాయకులు శనివారం పాలాభిషేకం చేశారు. రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడు వేదికగా బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాలా అండగా వుంటామని చంద్రబాబునాయుడు తెలిపినందుకు కృతజ్ఞతగా బీసీ నాయకులు అముదాలపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, కొండపి నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి బత్తిన పూర్ణచంద్రరావు, ప్రధాన కార్యదర్శి నరాల సోమయ్య, మండల యూత్ అధ్యక్షులు ఎనిమిరెడ్డి రమేష్‌రెడ్డి, టిడిపి నాయకులు వట్టిగుంట శివాజి, దగ్గుమాటి సుబ్బారెడ్డి, బండ్లమూడి నరశింహారావు, కొమ్మాలపాటి కృష్ణ, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, బలరామిరెడ్డి పాల్గొన్నారు.

'ఉపాధి' పనుల పరిశీలన

ప్రజాశక్తి-సిఎస్‌పురం

మండలంలోని కె.అగ్రహారంలో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపిడిఓ ఈశ్వరమ్మ శనివారం గ్రామాన్ని సందర్శించి.. పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మస్టర్లను నిశితంగా పరిశీలించారు. కూలీలు హాజరు శాతాన్ని ఫీల్డ్‌అసిస్టెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. కూలీలు కొలతలు బట్టి ఖచ్చితంగా పనులు చేయాలని, వేసవి దృష్ట్యా వసతులను కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీలకు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ పథకాలను కూలీలకు వివరించారు. ఉపాధి పథకంలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని ఫీల్డ్‌అసిస్టెంట్‌ను హెచ్చరించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ శ్రీను, ఫీల్డ్ అసిస్టెంట్ గురవయ్య, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

మార్కాపురంలో అధ్వానంగా మూత్రశాలలు

పర్యవేక్షణ లోపమే కారణం

ప్రజాశక్తి-మార్కాపురం

నిరుపయోగంగా ఉన్న మూత్రశాలలు

మార్కాపురం మున్సిపాలిటీలో ప్రజా అవసరాల కోసం మూత్రశాలలు నిర్మించారు. వాటి పర్యవేక్షణ మాత్రం మరిచారు. దీంతో కంపు కొడుతున్నాయి. ప్రధాన కూడళ్లు అయిన కోర్టు సెంటరు, సప్తగిరి లాడ్జి సెంటర్, ఆర్‌టిసి బస్టాండు ప్రాంగణాల్లో వీటిని నిర్మించడం జరిగింది. పట్టణ జనాభాతో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి వివిధ రకాల పనుల నిమిత్తం వచ్చే వారి కోసం బహిరంగ మూత్ర విసర్జన అరికట్టేందుకు వీటిని గత ప్రభుత్వ హయాంలో నిర్మించారు. మూత్రశాలలను ఎలాంటి నీటి వసతి లేకుండా నిర్మించడంతో పరిస్థితి దారుణంగా ఉంది. మూత్ర విసర్జన చేయడం... వెళ్లిపోవడం తప్ప నీరు కొట్టే పరిస్థితి లేదు. వీటిని నిర్మించింది కూడా జన సంచారం కలిగిన ప్రాంతాలు కావడంతో ఆ ప్రాంతంలో జనం నిలబడాలన్నా కంపును భరించలేకున్నారు. కోర్టు సెంటరులోని మూత్రశాల నిర్మాణం డిఎల్‌పిఒ కార్యాలయం ఆనుకుని నిర్మించారు. ఆ కార్యాలయంలో సిబ్బంది కంపు భరించలేకున్నారు. మూత్ర శాలల నిర్వహణపై పలు కౌన్సిల్ సమావేశాల్లో పలువురు కౌన్సిలర్లు ప్రస్తావించారు. కంపు భరించలేకున్నారని వాపోయారు. మూత్రశాలల వద్ద వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేయాలని, ఆ ట్యాంకులకు కుళాయి కనెక్షన్ ఇవ్వాలని కోరారు. వాటి పరిశుభ్రంగా ఉంచేందుకు ఒకరిని కేటాయించాలని కోరారు. మున్సిపల్ అధికారులు మాత్రం ఆ సమస్య పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. అప్పుడప్పుడు మాత్రం ట్యాంకరు నీటితో శుభ్రపర్చడం తప్ప శాశ్వతంగా సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

వ్యాయామశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-మార్కాపురం

శంకుస్థాపన చేస్తున్న ఛైర్మన్ బాలమురళీకృష్ణ

కుందురు పెద్దకొండారెడ్డి వ్యాయామశాల భవన నిర్మాణానికి మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ శనివారం శంకుస్థాపన చేశారు. మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి సహకారంతో శ్రీ కోడి రామ్మూర్తి క్రీడా సంస్కతి సేవాసంఘం ఆధ్వర్యంలో ఈ భవన నిర్మాణం జరగనుంది. మార్కాపురం పట్టణంలోని పంచాయతీరాజ్ శాఖ కార్యాలయం ప్రాంగణంలోని డాక్టర్ వైఎస్ఆర్ క్రీడా వికాస కేంద్రం సమీపంలో నిర్మించనున్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ ఛైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకష్ణ మాట్లాడుతూ నేటి కాలంలో వయసు పెరిగే కొద్దీ జబ్బులు పెరుగుతున్నాయన్నారు. శారీరక శ్రమ తగ్గడంతో వ్యాధులకు ప్రజలకు గురికావాల్సి వస్తోందన్నారు. ఈ క్రమంలో వ్యాయామం ప్రతి ఒక్కరికీ అవసరమన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండేందుకు మాజీ శాసనసభ్యులు కుందురు పెద్ద కొండారెడ్డి పేరుతో వ్యాయామశాల భవనాన్ని ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి సహకారంతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్, వైసిపి నాయకులు ఎం.ఉత్తమ్‌కుమార్, శ్రీ కోడి రామ్మూర్తి క్రీడా సంస్కతి సేవా సంఘం అధ్యక్షులు పిన్నిక నాగేశ్వరరావు, ఆ సంఘం వ్యవస్థాపక కార్యదర్శి కాలంగి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు గంగిశెట్టి కిరణ్‌కుమార్, బి.వెంకటేశ్వరరెడ్డి (క్లాస్-1 కాంట్రాక్టర్), ప్రకాశం జిల్లా బాక్సింగ్ కోచ్ పాణ్యం వేణు, పర్సనాల్టి డెవలప్‌మెంట్ ట్రైనర్ నారాయణం లావణ్య, కర్ర సాము మాస్టారు తాళ్లూరి రాంబాబు, ధూపాటి మహేష్, పట్టణ ప్రముఖులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయాలి: ఎంపిజె

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మాట్లాడుతున్న ఎంపిజె నాయకులు

మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించిన బ్రిజ్‌భూషణ్‌ను పదవి నుంచి తొలగించి, వెంటనే అరెస్టు చెయ్యాలని ఎంపిజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక యంపిజే కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యంపిజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయాలని రెజ్లర్లు పోరాడుతున్నా కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా వారిపై దౌర్జన్యానికి దిగటంతో సాటి క్రీడాకారులు, ముఖ్యంగా 1983 వరల్డ్ కప్ క్రికెట్ విజేతలుగా నిలిచిన టీం సభ్యులు రెజ్లర్లకు నైతికంగా మద్దతు పలికారని గుర్తు చేశారు. కార్యక్రమంలో యంపిజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ రసూల్, ఫౌండర్ మెంబర్ పఠాన్ ఖాశింఖాన్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ నాగూర్ మీరావలి, యర్రగొండపాలెం పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్, పట్టణ ఉపాధ్యక్షులు షేక్ షెక్షావలి, ప్రధాన కార్యదర్శి తోట రామకష్ణ పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-చీమకుర్తి

వాలంటీర్లను సత్కరిస్తున్న టిజెఆర్, బూచేపల్లి

రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో పేద ప్రజలకు అందేలా వాలంటీర్లు చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్యే టిజెఆర్.సుధాకర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక బూచేపల్లి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో వారు మాట్లాడారు. వాలంటీర్ల వ్యవస్థ ద్వారా గ్రామాలలో క్షేత్రస్థాయిలో ప్రజలకు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న సేవలు మరువలేనివన్నారు. ఈ సందర్భంగా వాలంటీర్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, మున్సిపల్ ఛైర్మన్ చల్లా అంకులు, వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా, ఎంపిడిఒ సీతారామయ్య, కౌన్సిలర్లు తప్పెట బాబూరావు, గంగయ్య, శేషాద్రి, ఎస్‌కె బాషా తదితరులు పాల్గొన్నారు.

రైలు ప్రమాద బాధితులకు..
అండగా నిలవాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఒరిస్సాలోని కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదం అత్యంత విషాదకర ఘటన అని టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. శనివారం యర్రగొండపాలెంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాద మృతులకు నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ఆయన పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు, గాయపడిన క్షతగాత్రులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, పట్టణ అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలి, నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, మంత్రూ నాయక్, శనగా నారాయణరెడ్డి, కామేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-సిఎస్‌పురం రూరల్

ఉపాధి పనులు పరిశీలిస్తున్న ఎంపిడిఓ ఈశ్వరమ్మ

ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ డి.ఈశ్వరమ్మ అన్నారు. మండలంలోని కే.అగ్రహారంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం ఆమె తనిఖీ చేశారు. కూలీల మస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూలీలు సకాలంలో పనుల్లోకి వెళ్లి ప్రభుత్వం నిర్ణయించిన మేరకు కూలి నగదు పడేలా పనులు చేయాలని సూచించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

వెంగమాంబ పేరంటాళ్లకు బాలినేనికి ఆహ్వానం

ప్రజాశక్తి-పామూరు

నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం నరవాడ గ్రామంలో వెలసి ఉన్న వెంగమాంబ పేరంటాళ్ల సందర్భంగా విచ్చేయాలని ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులరెడ్డిని కనిగిరి మాజీ ఏఎంసీ ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఆహ్వానించారు. తన స్వగ్రామమైన తూర్పు కోడిగుడ్లపాడుకు విచ్చేసి తమ ఆతిథ్యాన్ని స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

నష్టపరిహారం నిధులు విడుదల చేయాలి

ప్రజాశక్తి-కొమరోలు

మండలంలోని అన్ని గ్రామాలలో వైఎస్ఆర్ పశు నష్టపరిహారం పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలని జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు రామరాజు డిమాండ్ చేశారు. నల్లగుంట్ల రైతులతో శనివారం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం అధ్యక్షులు కటారు శ్రీనివాసులు, ఏ.రంగస్వామి, బత్తుల పాండు పాల్గొన్నారు.

కొమరోలు ఎంపీడీవోగా నరసయ్య

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు మండల రెగ్యులర్ ఎంపీడీవోగా డి.నరసయ్య బదిలీ అయ్యారు. కంభం ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న నరసయ్య కొమరోలు మండలానికి ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా ఇప్పటివరకు విధులు నిర్వహించారు. ప్రస్తుతం రెగ్యులర్ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టనున్నారు..

నేడు కందులూరులో వ్యక్తిత్వ వికాస శిక్షణ

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలోని కందులూరు గ్రామంలో గల నిర్మల్ విద్యానికేతన్ పాఠశాలలో ఆదివారం వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్మల్ పాఠశాల కరస్పాండెంట్ ఇండ్ల ఏసుపాదం శనివారం తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు స్టెప్ - ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో 'పిల్లల పెంపకం - తల్లిదండ్రుల పాత్ర' అంశంపై ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, సైకాలజిస్ట్ ప్రత్యూష సుబ్బారావు విషయ బోధన చేస్తారని చెప్పారు. కందులూరు, సమీప గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏసుపాదం సూచించారు.

ఒడిశా రైలు ప్రమాద ఘటనపై హెల్ప్ లైన్

ప్రజాశక్తి-టంగుటూరు

గత రాత్రి ఒడిశా రాష్ట్రం బాలేశ్వర్ జిల్లా బహనాగ్ రైల్వే స్టేషన్ వద్ద జరిగిన కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ఘోర రైలు ప్రమాద ఘటనపై టంగుటూరులో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ కొల్లిబోయిన సంజీవరావు శనివారం తెలిపారు. టంగుటూరు మండల ప్రజలకు సంబంధించిన బంధువులు, స్నేహితులు ఎవరైనా మరణించి లేదా ఆచూకీ తెలియని వారి సమాచార వివరాలను తెలియజేయాలన్నారు. టంగుటూరు తహశీల్దార్ కార్యాలయంలోని 9515572374 హెల్ప్‌లైన్ నెంబర్‌ను సంప్రదించి సహాయం పొందవచ్చని సూచించారు.

మోడల్ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛభారత్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో జీ-20 జన్ బాగిదారి పీపుల్ పార్టిసిపేషన్ ఈవెంట్ 15 రోజులు జరిగే కార్యక్రమంలో భాగంగా శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల చుట్టూ ఉండే ప్రదేశాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. వ్యర్థాలను తొలగించారు. పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ టి రవికుమార్, మెప్మా స్పెషల్ ఆఫీసర్ రవితేజ యాదవ్, జిల్లా నైపుణ్యాభివృద్ధికారి ఆర్ లోకనాథం, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ ఎస్ రమేష్, ట్రైనర్ వెంకటేశ్వరరెడ్డి, ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి శ్రీధర్‌నాయుడు, ఇంగ్లీష్ అధ్యాపకులు పి ప్రదీప్ పాల్గొన్నారు.

గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక పంచాయతీ కార్యాలయం పక్కన గల శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. శనివారం గ్రంథాలయానికి 13 మంది విద్యార్థులు హాజరైనట్లు గ్రంథపాలకుడు గుమ్మడి వర్ధన రాజు తెలిపారు. వేసవి విజ్ఞాన శిబిరం సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు చదివించి వారికి నచ్చిన కథలు విద్యాలచేతనే చెప్పించారు. అనంతరం ఇంగ్లీషు గ్రామర్ ను విద్యార్థుల చేత నిమ్మల వెంకయ్య రాయించారు. సెలవు దినాలైన వేసవిలో పిల్లలను తల్లిదండ్రులు గ్రంథాలయాలకు వెళ్లేలా ప్రోత్సహించాలని గ్రంథపాలకుడు వర్ధన రాజు సూచించారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేసవి దుక్కులు పంటకు మేలు

అదునులోనే అప్రమత్తమైతే బహుళ ప్రయోజనాలు ● లోతైన దుక్కులతో భూసారం మెరుగు ● ఏడిఏ సయ్యద్ అక్తర్ హుస్సేన్

ప్రజాశక్తి-రేపల్లె

పంట పొలాల్లో వేసవి దుక్కులు చేయడం వల్ల పంట దిగుబడులకు ఎంతో మేలు కలుగుతుందని వ్యవసాయ శాఖ ఏడిఏ సయ్యద్ అక్తర్ హుస్సేన్ తెలుపుతున్నారు. వేసవి దుక్కుల గురించిన పలు విషయాలను ఆయన ప్రజాశక్తితో పంచుకున్నారు. వివరాలిలా.. కలుపు యాజమాన్య ప్రక్రియ వేసవికాలం నుంచే చేపడితే కలుపు మందులను ఆశ్రయించకుండా రైతులు ప్రత్యామ్నాయ పద్ధతులపై దృష్టి సారించడానికి వీలుకలుగుతుంది. అంతేకాకుండా భూమిని లోతు దుక్కులు దున్నడం వల్ల మిగిలిపోయిన కలుపు మొక్కలను పూర్తిగా నాశనం చేయవచ్చు. శనగ, మిరప, మినుము, పెసర, మొక్కజొన్న తదితర పంటలు పూర్తయిన తర్వాత మిగిలిన కలుపు మొక్కలు తొలకరి వర్షాలకు అధికంగా విత్తనోత్పత్తి చేసుకుంటాయి. అందువల్ల వేసవిలో తప్పనిసరిగా లోతు దుక్కులు దున్నాలి. ఇలాంటి దుక్కుల వలన భూమిలో ఉన్న కీటకాల గుడ్లు, లార్వాలు చనిపోవడంతో పాటు గడ్డిజాతులు అయిన తుంగ, గరికను అరికట్టవచ్చు. భూమిలోని పోషకాలు కూడా పెరగడంతో పాటు పంటదిగుబడి బాగా వస్తుంది. లోతు దుక్కులు నేలను చదును చేసే పనులే కాకుండా వేసవిలో వచ్చే జల్లులు, తొలకరి వర్షాలకు ఉపయోగించుకుని నేల అవసరాన్ని బట్టి పైపొరల్లోని కలుపు విత్తనాలు చాలా వరకు మొలక దశలోనే అంతరించిపోతాయి. ఇతర కలుపు జాతులైన ఊద, చిప్పెర, ఉర్రంగి, నేల ఉసిరి, తదితర మొక్కలుంటే లోతు దుక్కులు దున్నడం వల్ల అటువంటి మొక్కలు నశిస్తాయి. ఆరు తడి పంటగా వరి సాగు

వేసవి దుక్కుల్లో నిమగ్నమైన రైతు

చేసినప్పుడు, పత్తి, మిరప, మొక్కజొన్న, మినుము, పెసర తదితర పంటల సాగుకు ముందే వేసవిలో లోతు దుక్కులు దున్నుకోవాలి. ఎండ సైతం భూమి పొరల్లోకి చొచ్చుకుని వెళ్లి క్రిమి కీటకాలను నాశనం చేస్తుంది.

లోతైన దుక్కులతో భూసారం మెరుగు..

రైతులు వేసవి వెళ్లక ముందే లోతైన దుక్కులు దున్నాలి.

ఏడీఏ అక్తర్ హుసేన్

పొలానికి అడ్డంగా దున్నడంతో భూమిలోని చీడ పురుగులు నశించిపోతాయి. తగినంత తేమ ఉన్నప్పుడు దుక్కులు వాలుగా లోతుగా దున్నితే నేల కోతకు గురవకుండా ఉంటుంది. దున్నిన తర్వాత రైతులు పంటల సాగుకు వేపగింజల మిశ్రమాన్ని చేలో పిచికారీ చేయాలి. దీంతో క్రిమి కీటకాలు పంటను ఆశించవు. క్రిమి సంహారక మందులు వాడకుండా ఉండడమే మంచిదని శాస్త్రజ్ఞులు సూచిస్తున్నారు.

భూసార పరీక్షలు తప్పనిసరి

ప్రతి రైతు వారి వారి పొలంలో భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి. ఈ భూసార పరీక్షల వల్ల భూమిలోని పోషక విలువలు తెలియడంతోపాటు పంటల దిగుబడులకు అవసరమైన ఎరువులను ఏ మోతాదులో వాడాలో రైతులు తెలుసుకోవడానికి వీలు కలుగుతుంది. తద్వారా పంట సాగు ఖర్చులు కూడా తగ్గవచ్చు.

దుక్కులు పూర్తయిన తర్వాత..

దుక్కుల అనంతరం పిల్లిపెసర, జనుము, జీలుగ పచ్చిరొట్ట పైర్లుగా పొలంలో వేయడం వల్ల భూసారం పెరిగి అధిక దిగుబడులు లభిస్తాయి. అంతేకాకుండా ఖరీఫ్ సీజన్లో పండించే వరికి రబీ సీజన్లో పండించే మినుములు పెసలు మొక్కజొన్న, తెల్లజొన్న పంటలలో చీడపీడలను తట్టుకునే శక్తి ఈ పచ్చిరొట్ట పైర్లు వేసిన పొలాల్లో ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం ప్రతి ఆర్‌బికె కేంద్రాల ద్వారా సబ్సిడీ మీద పచ్చిరొట్ట పైర్లు అందుబాటులో ఉన్నాయి. విత్తనాల సబ్సిడీ ధరలు ఈ విధంగా ఉన్నాయి. జనుము పూర్తి ధర రూ.86 ఉండగా ఇందులో రైతుకు 50 శాతం రాయితీ ఉంటుంది. పిల్లి పెసర ధర రూ.87.75 రూపాయలు ఉండగా ఇందులో రైతుకు 50 శాతం రాయితీ ఉంటుంది. జీలుగ పూర్తి ధర రూ.63.9 ఉండగా ఇందులో రైతుకు 50 శాతం రాయితీ ఉంటుందని వ్యవసాయ శాఖ ఏడిఏ సయ్యద్ అక్తర్ హుస్సేన్ తెలిపారు.

పది రోజుల్లో సంస్కృతంలో మాట్లాడేలా శిక్షణ

ప్రజాశక్తి-అద్దంకి

విజయవాడకు చెందిన సంస్కృత భారతి వారు 10 రోజులలో సంస్కృతంలో మాట్లాడే విధంగా శిక్షణ ఇవ్వనున్నారని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. ఈ నెల 5వ తేదీ నుంచి 14వ తేదీ వరకు శిక్షణా శిబిరాలు ఉంటాయన్నారు. రోజుకు కేవలం 2 గంటలు మాత్రమే శిక్షణ ఉంటుందన్నారు. పిల్లలకు, పెద్దలకు వేర్వేరుగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం అద్దంకిలోని జూనియర్ కాలేజీ వెనుకవైపున గల రామసుశీల నిలయంలో జరుగుతుందన్నారు. ఎండాకాలం సెలవుల్లో పిల్లలకు ఈ శిక్షణ చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం 8వ తరగతి నుంచి 9వ తరగతిలో ప్రవేశించే బాలబాలికలకు మాత్రమే ఉంటుందన్నారు. బాలబాలికలకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ ఉంటుంది. ఇందుకు ఎలాంటి బోధనా రుసుము లేదు. 40 ఏళ్లు పైబడ్డ స్త్రీ పురుషులకు సాయంత్రం 6 గంటల నుంచి 8గంటల వరకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. వివరాలకు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తిని, చుండూరి మురళీసుధాకర్‌ను సంప్రదించాలని కోరారు.

పసుపు కొనుగోళ్లపై మాట్లాడుతున్న ఏవో కొర్రపాటి వెంకటకృష్ణ

మద్దతు ధరకు పసుపు కొనుగోళ్లు

ప్రజాశక్తి-అద్దంకి

మద్దతు ధరకు పసుపు కొనుగోలు ప్రారంభిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. శనివారం మండలంలోని కలవకూరు రైతు భరోసా కేంద్రంలో ఆయన మాట్లాడారు. పసుపు సాగు చేసిన రైతులు తమ పంటను అమ్ముకోవడానికి ఆయా రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఒక్కొక్క రైతుకు గరిష్టంగా 30 క్వింటాలు కొనుగోలు చేస్తారని, క్వింటాలు ఒక్కింటికి రూ.6,850 మద్దతు ధర ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రంలోని సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-నిజాంపట్నం

ఇటీవల మండలంలోని అడవులదీవి పంచాయతీ పరిధిలోని గుణ్ణంతిప్ప గ్రామంలో గోపి, అర్జునరావులకు చెందిన రొయ్యల కంపెనీ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమయ్యింది. ఈ విషయాన్ని అడవులదీవి సర్పంచ్ శొంఠి శ్రీనివాసరావు ప్రత్యేక చొరవ తీసుకుని ఎంపీపీ మోపిదేవి హరినాథ్‌బాబు దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన అయన శనివారం సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని సదుపాయాలు త్వరలో వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన బాధితులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శొంఠి శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు వీరంకి ముక్తేశ్వరరావు, శేషు, రాంబాబు, గుడారయ్య తదితరులు పాల్గొన్నారు.

పద్మ భాస్కర్ ఫౌండేషన్ అన్నదానం

ప్రజాశక్తి-చీరాల

సేవా కార్యక్రమాలలో పద్మ భాస్కర్ ఫౌండేషన్ అన్నివేళలా ముందు ఉంటుందని ఫౌండేషన్ చైర్మన్ ఘంట అనిల్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని బర్లవారి పాలెం గ్రామంలో ఆంజనేయస్వామి విగ్రహం సమీపంలో నివసిస్తున్న 70 యానాది కుటుంబాలకు పద్మ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సేవ చేయటంలో ఎంతో ఆనందం ఉంటుందని, తమ తల్లిదండ్రుల స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తూ పేదలకు చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బోయిన స్వాములు, బుర్ల సాంబశివరావు, బుర్ల రామకృష్ణ, గ్రామపెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

యానాదులకు అన్నదానం చేస్తున్న ఫౌండేషన్ చైర్మన్ ఘంటా అనిల్ కుమార్

నేడు చుండూరులో ఏరువాక పౌర్ణమి

ప్రజాశక్తి-వేమూరు: నేడు చుండూరు మండలం పెద్దగాదెలవర్రు గ్రామంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ వేమూరు నియోజకవర్గ కమిటీ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు, మాజీ మత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొంటారని తెలిపారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఉదయం 9 గంలకు చుండూరు మండలం, పెదగాదెలవర్రు గ్రామంలో పెద్దింటి అమ్మతల్లి దేవాలయం వద్ద ఏరువాక కార్యక్రమం జరుగుతుందని అన్నారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన మన భవిష్యత్తుకు గ్యారెంటీ, మేనిఫెస్టోలో రైతులకు ప్రకటించిన అంశాల గురించి ధన్యవాదాలు తెలుపుతూ చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తామని తెలిపారు. కాబట్టి రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ వేమూరు నియోజకవర్గ కమిటీ కోరింది.

సృజన సాహిత్య పురస్కారాన్ని అందుకుంటున్న మధురాంతకం నరేంద్ర

నరేంద్రకు సృజన సాహిత్య పురస్కారం

ప్రజాశక్తి-అద్దంకి: అభినవ సూరన గాడేపల్లి సీతారామమూర్తి స్మారక సృజన సాహిత్య పురస్కారం-2021 ప్రముఖ కథకులు ఆచార్య మధురాంతకం నరేంద్రకు శనివారం సాయంత్రం 6 గంటలకు స్థానిక కమతేశ్వరస్వామివారి ఆలయంలో ప్రదానం చేశారు. గాడేపల్లి సీతారామమూర్తి కుమారులు డాక్టర్ చంద్రదత్, దివాకరదత్ పురస్కార ప్రదాతలు మధురాంతకం నరేంద్ర రచనలపైన ఆర్ రాఘవరెడ్డి, పాలపర్తి జ్యోతిష్మతి ప్రసంగించారు. సభకు గాడేపల్లి దివాకరదత్ అధ్యక్షత వహించారు. సభలో ఆత్మీయ అతిథి ఆచార్య పేట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ మనోధర్మ పరాగం నవలా శిల్పం అత్యద్భుతమని, ఇలాంటి శిల్పంలో తెలుగులో నవలలు రాలేదని రాఘవరెడ్డి అన్నారు. మధురాంతకం నరేంద్ర కథలన్నీ మనలని ఆలోచనలలోకి నెట్టేస్తాయని, మనిషి కోసం పలవరించే మంచి కథలు రచించినవారు మధురాంతకం నరేంద్ర జ్యోతిష్మతి అన్నారు. నరేంద్ర రచనలన్నింటి లోనూ శిల్పం తననాకర్షిస్తుందని, అన్ని రచనలలోనూ పూదండలో దారంలా మానవతావాదం తన కగుపించిందని దివాకరదత్ అన్నారు. సుప్రసిద్ధ సాహిత్య వేత్తలను సన్మానించటం తమ అదృష్టమని అవార్డు ప్రదాత చంద్రదత్ అన్నారు.

వాలంటీర్లతో మాట్లాడుతున్న కార్యదర్శి అనిల్ కుమార్

వాలంటీర్లు విధులను బాధ్యతగా నిర్వహించాలి

ప్రజాశక్తి-చీరాల: ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు సక్రమంగా అందించేందుకు వాలంటీర్లు బాధ్యతగా విధులు నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శి ఎం కిరణ్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక రామకృష్ణాపురం పంచాయతీ కార్యాలయంలో వాలంటీర్లు సచివాలయం సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధికి వాలంటీర్లు అందరూ కృషి చేయాలని, వాలంటీర్లు బీమా నమోదుపై వాలంటీర్ల పరిధిలోని గృహాల లబ్ధిదారులకు అవగాహన కల్పించి సక్రమంగా నమోదు చేయాలని, జగనన్న ఇళ్లను లబ్ధిదారులు త్వరగతిన పూర్తిచేసే విధంగా లబ్ధిదారులకు వాలంటీర్లు అవగాహన కల్పించాలని పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

'ప్రకాశం'

కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూమ్

ఆర్డీవో కార్యాలయంలో హెల్ప్ లైన్ ఏర్పాటు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంతో చిక్కుకున్న వారి వివరాలను తెలుసుకునేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఒడిశా రాష్ట్రం బాలాసోర్ వద్ద కోర మండల్ ఎక్స్‌ప్రెస్ - బెంగళూరు, హౌరా ఎక్స్‌ప్రెస్ ఢీకొనడంతో జరిగిన ఘోర ప్రమాదంలో అధిక సంఖ్యలో ప్రయాణికులు మరణించారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. 1077 టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077 నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్ తెలిపారు. ఒంగోలు ఆర్డీవో కార్యాలయంలో హెల్ప్ లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ప్రజలు 8886616044 నెంబర్‌ను సంప్రదించవచ్చు. హౌరా - చెన్నై మార్గంలో పలు రైళ్లు రద్దు అయ్యాయి. కోరమండల్, యశ్వంత్‌పూర్- హౌరా ఎక్స్‌ప్రెస్ ఎక్కిన వారిలో బాపట్లకు చెంది ఇద్దరు, చీరాలకు చెందిన వారు 12, ఒంగోలులోకి చెందిన వారు ఇద్దరు ఉన్నట్లు ప్రాథ అధికారులు గుర్తించారు. వీరి వివరాల సేకరణలో అధికారులు ఉన్నారు.

బహుమతులు అందజేస్తున్న మారెళ్ల సుబ్బారావు

పిల్లలకు చదువుతో పాటు కళలు అవసరం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పిల్లలకు బట్టీ చదువులే కాకుండా కళలు, విజ్ఞానం అవసరమని, అప్పుడే వారిలో మానసిక వికాసం లభిస్తుందని మారెళ్ళ సుబ్బారావు తెలిపారు. మారెళ్ళ వెంకటేశ్వర్లు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు మిఠాయిలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. చిన్నారులు వేమన, సుమతి శతకం తెలుగు పద్యాలను ఆలపించి అతిథులను అలరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి మాట్లాడుతూ మారెళ్ళ వేంకటేశ్వర్లు చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ మారెళ్ళ వివేకానంద. సుబ్బారావు ల ఆధ్వర్యంలో చిన్నారులకు అల్పాహారం ఏర్పాటు చేసి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ ఉప కార్యదర్శి బొమ్మల కోటేశ్వరి, శ్రీ ప్రసన్న చెన్నకేశవస్వామి ఆలయ ట్రస్టు సభ్యులు కురా ప్రసాద్ బాబు, రచయిత డాక్టర్ మొగిలి దేవ, నున్నా ఆంజనేయులు, సుబ్బారావు, మద్ది ఈశ్వర్ పాల్గొన్నారు.

కారుమంచి కాలువను పునరుద్ధరించాలి

ఏపీ రైతుసంఘం

ప్రజాశక్తి-చీమకుర్తి

కూలిపోయిన కారుమంచి కాలువ కట్టను పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం డిమాండ్ చేసింది. గత ఏడాది కారుమంచి కాలువ కట్టు మధుకాన్ గ్రానైట్ కంపెనీ ఎదుట క్వారీలోకి జారిపోయిన సంగతి పాఠకులకు తెలిసిందే .అప్పటి నుంచి కట్టకు తాత్కాలిక మరమ్మతులు నిర్వహించి, కొద్దిపాటి నీటిని వదులుతున్న సంగతి పాఠకులకు తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో గతంలో ఎన్నోసార్లు ఆందోళనలు చేసినా, వినతిపత్రాలు అందజేసినా ప్రభుత్వం ఎలాంటి స్పందన లేదు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు, ఉపాధ్యక్షులు ఎస్‌కె మాబు, మండల అధ్యక్ష, కార్యదర్శులు బెజవాడ శ్రీనివాసరావు, క్రిష్టిపాటి చిన్నపురెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కంకణాల వెంకటేశ్వర్లు, సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులుల బృందం శనివారం కారుమంచి కాలువ కట్టపై పర్యటించింది. వ్యవసాయ పనులు ప్రారంభం కాకముందే కారుమంచి కాలువను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతుసంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కాలువ కట్టను పరిశీలిస్తున్న నాయకులు

చెరువు జోలికొస్తే చర్యలు తప్పవు

బింగినపల్లి చెరువులో కల్వర్టు తొలగించిన అధికారులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం బింగినపల్లి చెరువు వద్దకు రెవెన్యూ అధికారులు వెళ్లి శనివారం పరిశీలించారు. గ్రామంలో ఉన్న రైతులు సైతం కదిలి చెరువును పరిశీలించారు. శనివారం 'ప్రజాశక్తి'లో వచ్చిన బింగినపల్లి చెరువు ఆక్రమణ అనే కథనంపై అధికారులు స్పందించారు. రైతులు కూడా వెళ్లి చెరువును పరిశీలించారు. రెవెన్యూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బింగినపల్లి విఆర్‌ఒ బలరామిరెడ్డి ఆధ్వర్యంలో చెరువులో వేసి ఉన్న పైపులతో కూడిన కల్వర్టును జెసిబి సహాయంతో తొలగించారు. పాలేరు బిట్రగుంట ఛానల్ నుంచి బింగినపల్లి చెరువుకు నీరు సరఫరా అయ్యే ఛానల్‌ను ఆక్రమించి కల్వర్టు నిర్మించడంపై రైతులు సైతం ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. వీఆర్వో బలరామిరెడ్డి ఆధ్వర్యంలో జెసిబి తీసుకోబోయి చెరువులో వేసిన కల్వర్టును తొలగించేసి అక్కడ ఇబ్బందులు లేకుండా చేశారు. బింగినపల్లి చెరువు జోలికి ఎవరైనా ఆక్రమదారులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ ఇరిగేషన్ శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వట్టించుకోవాల్సిన ఇరిగేషన్ శాఖ అధికారులు వదిలేయడం వల్ల ఇలా జరుగుతుందని రైతులు అంటున్నారు. కల్వర్టు చెరువులో ఎవరు నిర్మాణం చేశారు. ఎవరు సహకరించారని అంశంపై విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులనూ రైతులు కోరారు.

కల్వర్టును జేసీబీతో తొలగిస్తున్న అధికారులు

ప్రజాశక్తి కథనానికి స్పందన

రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం, పాత సింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం రాత్రి రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను కొండపి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వరికూటి అశోక్‌బాబు ప్రారంభించారు. ముందుగా ఆయన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని సందర్శించి.. అక్కడ ఛైర్మన్ పాముర్తి మాధవరావు కార్యదర్శి పి కష్ణవేణి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. రాష్ట్రస్థాయిలో ఏడు జిల్లాల నుంచి ఈ పోటీల్లో ఏడు జతలు ఎద్దులు పాల్గొన్నాయి.

ఏసీబీ వల..

నూతనంగా వచ్చిన సచివాలయ వ్యవస్థలో కూడా కొందరు అవినీతి చర్యలకు పాల్పడుతూ ఏసిబి అధికారులకు దొరికిపోతున్నారు. బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో గత వారం రోజుల్లోనే ఇరువురు ఉద్యోగులు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారుల వలకు చిక్కారు. తమ పొలాన్ని ఆన్ లైన్ లో ఎక్కించేందుకు లంచాన్ని డిమాండ్ చేసిన నీలం స్వాతిని ఏసీబీ అధికారులకు దొరికారు. చెరుకుపల్లి మండల పరిధిలోని గుళ్లపల్లి గ్రామానికి చెందిన వాగు వెంకట సుబ్బమ్మ ఆమె మనమరాలు కొల్లిపర లీలకు చెందిన 1.5 ఎకరాల వ్యవసాయ భూమి మండల పరిధిలోని పొన్నపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉంది. అందుకు సంబంధించిన పొలం ఆన్ లైన్ లో చేరకపోవడంతో ఆన్ లైన్ లో ఎక్కించేందుకు వీఆర్వో నీలం స్వాతిని సంప్రదించగా ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు రూ.20 వేల రూపాయలు లంచం డిమాండ్ చేయడంతో బాధితులు ఏసీబీ అధికారులను సంప్రదించాడు. పొన్నపల్లి గ్రామ సచివాలయంలో బాధితుని చేత ఏసీబీ అధికారులు రూ.18 వేల నగదు వీఆర్వోకి ఇప్పించి వెంటనే దాడి చేసి కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

రోహిణి కార్తె ప్రభావంతో ఒక వైపు తీవ్రమైన ఎండలతో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరోవైపు పెనుగాలులతో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. గడచిన వారం రోజులుగా బాపట్ల, ప్రకాశం జిల్లా ల్లో కురిసిన భారీ వర్షాలు, గాలి వాన బీభత్సం సృష్టించాయి. కొద్ది సమయంలోనే అత్యధిక వర్షపాతం నమోదు అయి.. వాగుల్లో నీటి ఉధృతికి వాహనదారులు కొట్టుకుని పోయేంత పరిస్థితులు ఏర్పడ్డాయి. పిడుగులు పడి ఒకే రోజు ప్రకాశం, బాపట్లలో ముగ్గురు మృతిచెందారు.

బాపట్ల జిల్లాలోని తీర ప్రాంత మత్స్యకార గ్రామాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గ్రామాల మధ్య నెలకొన్న ఆధిపత్యపోరుకు స్థానిక రాజకీయాలు తోడవడంతో ఉద్రిక్తతలు నెలకొంటున్నాయి. మత్స్యకార పెద్దలు, పోలీసు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని రామాపురం గ్రామంలో ఆధిపత్య పోరు పరాకాష్టకు చేరింది. పోలీస్ పికెటింగ్ కొనసాగుతుండగానే గ్రామంలో రెండు వర్గాలు దాడులకు తెగబడ్డారు. ఈ దాడుల్లో గ్రామస్తులతో పాటు పోలీసులు గాయపడ్డారు. చాలా కాలంగా రామాపురం, కటారి వారి పాలెం గ్రామస్తుల మధ్య వివాదం ఉంది. కొన్ని కుటుంబాలు గ్రామ బహిష్కరణకు గురయ్యాయి. ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు రాష్ట్ర ఆప్కాస్ ఛైర్మన్ బి అనిల్ కుమార్ , రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు, పోలీసు అధికారులు ఇరు గ్రామాల పెద్దలు నాలుగు జిల్లా ల్లోని 103 తీర ప్రాంత గ్రామాల పెద్దలు కలిసి మూడు నెలల క్రితం రామాపురం గ్రామం నుండి బహిష్కరణకు గురైన 85 కుటుంబాలను గ్రామంలో కలిపి రాజీ చేశారు. ఇరు గ్రామాల మధ్య రాజీ అనంతరం కూడా పోలీస్ పికెటింగ్ కొనసాగించారు. అయినా కొంతమంది ఆడవాళ్లకు స్థానికంగా ఉండే మహిళల మధ్య ఏర్పడిన వివాదం తీవ్రస్థాయి ఘర్షణకు దారి తీసింది.ఇరు వర్గాలు రాళ్ల ,కర్రలతో దాడులు చేసుకున్నారు. చిన్న పిల్లలకు సైతం తీవ్ర గాయాలయ్యాయి. ఈ వివాదం తీరప్రాంత గ్రామాల్లో దాడులకు దారి తీయకుండా ఈ ఘర్షణను అదుపు చేయడానికి ప్రత్యేక బలగాలను మోహరించారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా పోలీసులు కఠిన చర్యలు చేపట్టవలసి ఉంది.

బాపట్ల జిల్లా రేపల్లె మండలం రావి అనంతవరం గ్రామ సమీపంలో గత శనివారం తెల్లవారుజాము సమయంలో నాప రాయ లోడుతో ఉన్న లారీ అదుపు తప్పి రోడ్ ప్రక్కనే ఉన్న కాల్వలోకి దూసుకుపోయింది. లారీ పైన ఉన్న ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. లారీ క్యాబిన్ లో ఉన్న మరో ముగ్గురు తీవ్ర గాయాలపాలయ్యారు. పొట్ట కూటికోసం రోజు మాదిరిగా నాప రాయి లోడింగ్, అన్లోడింగ్ పనులకు వెళ్లిన కార్మికులు రేపల్లె వద్ద జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో మరణించారు. నాప రాళ్లను లారీలో లోడ్ చేసిన కార్మికులు వాటిపై పడుకుని కునుకు తీశారు. తెల్లవారు జామున లారీ ప్రమాదానికి గురి కావటంతో ముగ్గురి ప్రాణాలు నాపరాళ్ల మధ్య నలిగి మరణించారు. దీంతో నాపరాయి క్వారీలో రోజువారీ వేతన కార్మికులుగా జీవిస్తున్న వారి కుటుంబాలల్లో పెను విషాదం నెలకొంది.

సివిల్స్ పరీక్షల ఒత్తిళ్ల తో ఉత్తీర్ణత సాధించలేనని తీవ్ర మనస్తాపానికి గురైన ఓ విద్యార్థిని మనోవేదనతో రైల్వే ట్రాక్ పై ఆత్మహత్యకు పాల్పడింది. చీరాలకు చెందిన పద్మశాలీయ కార్పోరేషన్ డైరెక్టర్ గోలి కుమార్, ఆనందరావు దంపతుల కుమార్తె శ్రావణి ఢిల్లీలో సివిల్స్ కోచింగ్ తీసుకుని పరీక్షలకు హాజరయ్యే ముందు మానసిక ఒత్తిడికి లోనయింది. ఈక్రమంలో ఈపురుపాలెం రైల్వే స్టేషన్ సమీపంలోని పట్టాలపై రైలు క్రిందపడి బలవన్మరణంకు పాల్పడింది.

మహిళారెజ్లర్లపై లైంగిక వేధింపులకి పాల్పడిన ఎంపీ బ్రిజ్‌భూషణ్‌ని అరెస్ట్ చేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించారు. మహిళా రెజ్లర్ల ఆందోళనకు రోజురోజుకూ మద్దతు పెరుగుతోంది. వెంటనే ఎంపీపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కూడా కోరుతున్నారు.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా

అప్పారావు ఆశయాలను కొనసాగించాలి

వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర నాయకులు వై.సిద్ధయ్య పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ప్రజాశక్తి ఒంగోలు ఎడిషన్ పూర్వ ఇన్‌ఛార్జి, సీనియర్ జర్నలిస్టు, కీర్తిశేషులు పొణకల అప్పారావు ఆశయాలు కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నివాళి అని సిపిఎం రాష్ట్ర నాయకులు వై.సిద్ధయ్య అన్నారు. అప్పారావు ఆరో వర్ధంతి సందర్భంగా శనివారం ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిద్ధయ్య మాట్లాడుతూ ప్రజాశక్తిని ప్రకాశం జిల్లాలో అభివృద్ధి చేయడంలో అప్పారావు పాత్ర మరువలేనిదని చెప్పారు. ప్రజా సమస్యలను వెలికితీసి ఉద్యమాలకు బాసటగా నిలిచారని వివరించారు. విశ్లేషణాత్మకమైన కథనాలతో ప్రజాశక్తి ప్రస్థానాన్ని పతాక స్థాయిలో నిలబెట్టిన ఘనత అప్పారావుకే దక్కుతుందన్నారు. విలేకర్ల యంత్రాంగానికి తనదైన శైలిలో తర్ఫీదునిచ్చిన వ్యక్తిగా పేరుపొందారని చెప్పారు. ప్రజాశక్తి సిబ్బంది యావత్తుకు మార్గదర్శిగా నిలిచిన ఆయన జ్ఞాపకాలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని సూచించారు. అప్పారావు చిన్నప్పటి నుంచే అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తి అని చెప్పారు. అనంతరం ప్రజాశక్తి ఎడిషన్ మేనేజర్ ఎం.ఎల్‌వి ప్రసాదరావు, బ్యూరో ఇన్‌ఛార్జి ఎస్‌వి బ్రహ్మం మాట్లాడారు. కార్యక్రమానికి డెస్క్ ఇన్‌ఛార్జి ఆర్.తారకరామారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్, అప్పారావు సతీమణి పొణకల రజని, ఎల్‌ఐసి యూనియన్ నాయకులు కె.బాల చంద్రం, ప్రజాశక్తి జిల్లా సర్క్యులేషన్ ఇన్‌ఛార్జి ఎ.బ్రహ్మయ్య, ఒంగోలు ఇన్‌ఛార్జి ఎ.సువర్ణరాజు, సబ్‌ఎడిటర్ జి.శ్యాంబాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వై.సిద్ధయ్య

అప్పారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాశక్తి సిబ్బంది, కుటుంబసభ్యులు